# 8

# క్రీస్తు శ్రమలలో పాలివారమగుట: మిమ్మును మీరు నమ్మదగిన సృష్టికర్తకు అప్పగించుకొనుడి (రెండవ భాగము)

## (5:1-11)

పత్రికలోని ఈ సందర్భంలో పేతురు, ఆయన 2:13లో మొదలుపెట్టిన విధివాచకముల వైపు మళ్లుచున్నాడు. 2:13 మొదలుకొని 3:7 వరకు క్రైస్తవులు తమ ప్రభుత్వములకు, దాసులు తమ యజమానులకు, భార్యలు తమ భర్తలకు లోబడి యుండవలెనని అపొస్తలుడు వారిని మందలించాడు. 5వ అధ్యాయంలో, చిన్నవారు పెద్దలకు లోబడి యుండవలెనని విన్నవించుకుంటూ ఆయన తన ఆదేశముల అదే సరణిని కొనసాగిస్తున్నాడు. ప్రస్తుత మందలింపు మిగతా రెండింటి కంటె, భార్యాభర్తలకివ్వబడిన ఆదేశములతో (3:1–7) అదే మోస్తరుగా నున్న విషయాలను కలిగియున్నదనుటలో అర్థమున్నది. భార్యలు తమ భర్తలకు లోబడి యుండవలెనని వారిని ప్రోత్సహించిన తదుపరి, పేతురు భర్తలకు కొన్ని బుద్ధిమాటలు చెప్పాడు. ఇదే ఆదేశములను పోలియుండు ఆదేశములను ప్రభుత్వములకు లేదా దాసులను కలిగియుండు యజమానులకు ఆయన ఇవ్వలేదు. ఇప్పుడు మనముందున్న వాక్యభాగంలో, పిన్నలైనవారు లోబడియుండవలెనని చెప్పక మునుపు అపొస్తలుడు పెద్దలకు తన ఆదేశముల నిచ్చుచున్నాడు. ఇంకా ఈ సందర్భములో పిన్నలైనవారు పెద్దలు లోబడి యుండవలెనని చెప్పడం కంటె పెద్దలకే చెప్పుకోదగినన్ని ఎక్కువ ఆదేశములన్నిచ్చాడు. పెద్దలైనవారు తమ బాధ్యతలను, పెద్దలు చేయవలసి యున్నట్టు సరిగా నెరవేర్చవలెనని కోరబడుచున్న విషయంపై శ్రద్ధ వహించాల్సి ఉన్నదని అగుపిస్తుంది. ఆమోదయోగ్యంగా ప్రవర్తించు పెద్దలకు పిన్నలైనవారు లోబడి యుందురని ముందుగానే ఊహింపబడినట్లు అగుపిస్తుంది.

### పెద్దలకివ్వబడుచున్న ప్రోత్సాహము (5:1–4)

**[1]తోటిపెద్దను, క్రీస్తు శ్రమలనుగూర్చిన సాక్షిని, బయలుపరచబడబోవు మహిమలో పాలివాడనునైన నేను మీలోని పెద్దలను హెచ్చరించుచున్నాను. [2]బలిమిచేత కాక దేవుని చిత్తప్రకారము ఇష్టపూర్వకముగాను, దుర్లాభా పేక్షముతోకాక సిద్ధమనస్సుతోను, మీ మధ్యనున్న దేవుని మందను పైవిచారణచేయుచు దానిని కాయుడి. [3]మీకు**

**అప్పగింపబడినవారిపైన ప్రభువులైనట్టుండక మందకు మాదిరులుగా ఉండుడి; [4]ప్రధాన కాపరి ప్రత్యక్షమైనప్పుడు మీరు వాడబారని మహిమ కిరీటము పొందుదురు.**

**వచనము 1.** "తోటిపెద్దను" (*presbuteros*) అని అనువదింపబడిన పదము దాని ఉత్పత్తివిషయకంగా ఒక వృద్ధుని (యోహాను 8:9; అపొస్తలుల కార్యములు 2:17; 1 తిమోతి 5:1), లేదా సంఘంలో అధికారిక నాయకత్వ బాధ్యతలను నిర్వహించవలెనని నియామకము చేయబడినవారిని సూచింపవచ్చు (అపొస్తలుల కార్యములు 11:30; 14:23; 20:17; తీతు 1:5; యాకోబు 5:14). ఈ పదము యొక్క అర్థాన్ని అది ప్రయోగింపబడిన సందర్భం నిర్ధరించాల్సి వుంటుంది. **మీలోని పెద్దలను హెచ్చరించుచున్నాను** అని రాస్తూ, వారు "మందను కాయవలెనని" ఈ పెద్దలను పేతురు బతిమాలినప్పుడు, ఈ పదము సంఘములోని ఒక నాయకత్వ అధికారమును సూచించడానికి ప్రయోగింపబడిందని స్పష్టంగా తెలుస్తుంది. 1 థెస్సలొనీకయులకు 5:12, 13లో పౌలు విన్నవించుకొనుచుండిన విషయంలో పేర్కొనబడినవారు వీరే: "మరియు సహోదరులారా, మీలో ప్రయాసపడుచు ప్రభువుందు మీకు పైవారైయుండి మీకు బుద్ధి చెప్పువారిని మన్ననచేసి వారి పనినిబట్టి వారిని ప్రేమతో మిక్కిలి ఘనముగా ఎంచవలెనని వేడుకొనుచున్నాము; మరియు ఒకనితో నొకడు సమాధానముగా ఉండుడి."

ఒకడు "పెద్ద"గా నియమింపబడిన మీదట ఆ అధికారమును చేపట్టాడు (అపొస్తలుల కార్యములు 14:23; తీతు 1:5). స్పష్టంగా, వాడు వృద్ధుడై యుంటాడు లేదా వృద్ధుడై యుండడు. ఎవడును వృద్ధుడై యుండుటకు నియామకము చేయబడజాలడు. ఇంకా, ఒక అధికార హోదాను చేపట్టువారు "పెద్దలు" అని సంబోధింపబడినప్పుడు, వారిని ఎవ్విధంగా నిర్వచించినప్పటికిని, వారు వృద్ధులైనవారై యుండవలెననేది సలహాయై యున్నది. "వృద్ధుడు" ఎవడని చెప్పుకోవడంలో సర్దుబాటు చేసికోడానికి కొంచెము అవకాశమున్నది, గనుక వయస్సున్న వానిని ఎవరైనను "ముసలివాడు" అని పిలువరు. సంఘములో నాయకులుగా బాధ్యతలను నిర్వహించవలసినవారు పెద్దలు అని పిలువబడినప్పుడు, వారు వృద్ధులై యుండవలెనని భావింపబడుతుంది.

"యాజకుడు" అని అర్థమిచ్చు ఆంగ్ల పదము దాని పదవ్యుత్పత్తి ప్రకరణం ప్రకారంగా "పెద్దలు" అని అర్థమిచ్చు గ్రీకు పదముతోనే సంబంధంగలదిగా ఉన్నది, కాని పెద్దలుగా పనులు నిర్వహించుచుండినవారు, ఈ రోజుల్లోని కొన్ని సంఘాల్లో యాజకులు చేయుచున్న పనులు చేయుచుండిన యాజకులై యుండలేదని క్రొత్త నిబంధనలో స్పష్టమగుచున్నది. అంతమాత్రమేగా, యౌవనులను "పెద్దలు" అని ప్రస్తావించు ఆధునిక అభ్యాసమునకు బైబిలు సంబంధమైన ఆలంబనమేమియు లేదు. మనుష్యులు "పెద్దలు"గా నియామకము చేయబడినప్పుడు, పరిగణింపబడాల్సిన విషయం వయస్సు మాత్రమే కాదు, అలాగని వయస్సు పొంతనలేనిది కూడా కాదు. క్రొత్త నిబంధన ప్రయోగంలో, 'పెద్ద'గా బాధ్యుడైయుండినవాడు తనను గూర్చి తాను మంచి పేరు తెచ్చుకొనడానికి చాలినంత వయస్కుడై ఉండవలసి యుండింది. వాని గూర్చిన సమాచారం వాని నిజాయితీ మరియు మంచితనమును రుజువుచేసికొనవలెను. యౌవనుడైన పెద్దవాడు అనేది ఒక విరోధాభాసాలంకారమై యున్నది. మార్గనిదర్శకత్వం మరియు అధికారం కోసం, కొన్ని పర్యాయములు అధాకార

హోదాల్లో పనులు చేయుచుండువారి కొరకు, సమాజమనులు వయస్సు మళ్లిన వారి కొరకు వెదకడమనేది, యూదా మతములో మాత్రమే కాదు. రోమనులు, కనీసము రిపబ్లికనుల కాలములో, ఎక్కువగా ఒక శాసన సభ చేత పరిపాలింపబడిరి. "శాసన సభ సభ్యుడు" అను మాటకు "ఒక వృద్ధుడు" అనేది అక్షరార్థమై యున్నది. 'వార్ధక్యానికి సంబంధించిన అని అర్థమిచ్చు "senille" అనే ఆంగ్ల పదము ల్యాటిన్ భాషలో నుంచి వచ్చిందే. అమెరికా సంయుక్త రాష్ట్రాల రాజ్యాంగం ప్రకారం, దిగువ సభాసభ్యులుగా తమ సేవలనందించేవారి కంటె, ఎగువ సభ ద్వారా సెనేటర్లుగా సేవలనందించువారు పెద్ద వయస్కులై యుండవలెననేది కాకతాళీయమైన విషయమేమీ కాదు.

వృద్ధులైనవారు నాయకులై యుండవలెనను సాంప్రదాయం ఇశ్రాయేలు చరిత్రలో లోతుగా పాతుకపోయిన అంశమై యున్నది. ఒక స్వాస్థ్యము గూర్చిన వివాదమును పరిష్కరించుకొనవలెనని బోయజు ఆశించినప్పుడు, అతడు పురద్వారము నొద్దకు పోయి అక్కడ కూర్చుండగా, ఆ ఊరి పెద్దలు (రూతు 4:2), నైతికంగాను చట్టపరంగాను మర్యాద ఇవ్వబడినవారు అతనితో కూడ కూర్చొని యుండిరి. వారికొక రాజును నియమించవలెనని సమూయేలును అడుగవలెనని కూడుకున్నది కూడ పెద్దలే (1 సమూయేలు 8:4, 5). పెద్దలనేవారు ఇశ్రాయేలు నాయకత్వమునకు పర్యాయమైనవారై యుండిరని చెప్పుకొనడం మంచిది. సువార్తలలోను అపొస్తలుల కార్యముల గ్రంథంలోను, యూదులలో పెద్దలైనవారు నాయకులై యుండిరి (ఉదాహరణ మత్తయి 15:2; 16:21; మార్కు 8:31 చూడుము). సంఘంలోని పెద్దలు ఇటువంటి నేపథ్యంలో పనులుచేయుచుండవలెను. వారు తమ సమాజంలో మర్యాద ఇవ్వబడుచుండు పెద్దలు మరియు జ్ఞానులైనవారై యున్నారు. ఒక విధంగా, పెద్దలు పుట్టుకొస్తారు. సలహా సహాయం కోసం సమాజం వారి వైపు మళ్లినప్పుడు, వారు పెద్దలుగా వ్యవహరిస్తుంటారు, మరియు అటుతరువాత వారు తమ సేవలను అందించడానికి నియామకం చేయబడినప్పుడు అధికారిక గుర్తింపును అందుకుంటారు.[1] యాకోబు పత్రికలోని యూదుల సంబంధమైన అతని ప్రీతిని గమనించినప్పుడు, ఈ అధికారులను ప్రభువు సహోదరుడు "పెద్దలు" అని పిలువడంలో ఆశ్చర్యమేమీలేదు (యాకోబు 5:14).

"మీలోని పెద్దలు" అని పేతురు మందలించినప్పుడు, సంఘములో నాయకత్వ బాధ్యత అప్పదింపబడినవారిని మరియు దానిని అంగీకరించినవారిని, పెద్దలైన పురుషులను ఆయన సంబోధించుచుండెను. క్రొత్త నిబంధనలో, పెద్దలు తమ్మును నియమించుకొనిన సమాజమునకే పరిమితమైన సేవలనందించుచుండిరి. ఎఫెస్సు సంఘములోను (అపొస్తలుల కార్యములు 20:17) యెరూషలేములోని సంఘములోను (అపొస్తలుల కార్యములు 11:30) పెద్దలుగా తమ సేవలనందించిన వారున్నారు. తమ సేవవలనందించుచుండిన సమాజమునకు వెలుపల వారు తమ నాయకత్వమునుగాని అధికారమునుగాని పెద్దలు వినియోగించుకున్నారని చెప్పడానికి ఏ సూచనయు లేదు. సార్వత్రికముగా నుండిన పెద్దలు లేరు. అలాగైతే ఈ ఆలోచన ఒక ప్రశ్నను లేవదీస్తుంది. పేతురు తననుతాను **తోటి పెద్దను** అని పిలుచుకుంటున్నప్పుడు, ఆయన ఒక నిర్దిష్ట సంఘానికి పెద్దయై యుండెననేది సూచనయై యుండిందా?

బహుశా, ఒక అపొస్తలుడుగా తనకుండిన సామర్థ్యం ప్రకారం, పేతురు సేవ

చేయుచుండిన సమాజం ఒక్క సభ కంటె పెద్దదై యుండవచ్చు. మరొక ప్రక్క, పేతురు యెరూషలేము లేదా రోమా పట్టణంలోని ఒక సంఘమునకు పెద్దగా నియామకము చేయబడినవాడై యుండవచ్చు. బహుశా "తోట్టి పెద్దను" అని పేతురు తననుతాను ఈ హోదాలో సంబోధించుకొని యుండవచ్చు. ఒక పెద్దగా పేతురు చేపట్టిన పనులు సాధారణ వ్యక్తి చేయు పనులను మించినవై యుండినవనేది మాత్రం స్పష్టంగా తేలుస్తుంది. విలక్షణంగా, పెద్దలైనవారు తమ నాయకత్వమును మరియు వారి పరిచర్యను వారి నియమామకమునకు సంబంధించిన సమాజం సంఘము యొక్క పరిమితుల లోపలే వినియోగించుకున్నారు.

పేతురు, పెద్దలను ఒక "తోటి పెద్దను" అని సంబోధించిన సంగతి వాస్తవమే, కాని అతని అధికారము మరియు నాయకత్వము వారి అధికారము మరియు నాయకత్వమును మించిన హోదాలో కూడా ఆయన వారిని సంబోధించాడు. పేతురు ఒక అపొస్తలుడై యుండెను, మరియు ఆయన **క్రీస్తు శ్రమలను గూర్చిన సాక్షిగా** ఉండుటకు అవసరాన్ని కలిగించిన ఇతర విషయాలతోపాటు ఇది కూడా అతనికి అనివార్యమైనదై యుండింది. సువార్తల్లో వ్రాయబడిన వివరముల ప్రకారం పేతురు యేసుతో కలిగియుండిన సన్నిహిత సంబంధం గూర్చిన గొప్ప చరిత్రను గమనించినట్లయితే, పేతురు ప్రభువుతో కలిగియుండిన తన వ్యక్తిగత సంబంధాల గూర్చి మాటవరుసకైనా ప్రస్తావించకపోవడం వింతగా ఉన్నది. అయితే ఒక సంబంధిత విషయాన్ని ఆయన తాను రాసిన రెండవ పత్రికలో ప్రస్తావించాడు (2 పేతురు 1:13, 14, 17), కాని ఈ పత్రికలో ప్రస్తావించలేదు. యేసు సిలువవేయబడిన విషయాన్ని మినహాయిస్తే, అపొస్తలుడు యేసు జీవితంలోని ఇతరమైన యే సంఘటననైనా ప్రస్తావించకపోయినప్పటికిని, "క్రీస్తు శ్రమలను గూర్చిన సాక్షియై యున్నాడని" అనివార్యంగా తను గూర్చి చెప్పుకొనుచున్నాడు. విషయం ఇదైయున్నట్లయితే, ఆయన తన ప్రారంభ పలుకుల్లో సాధికారంతో పలికిన మాటలకు బలమైన మద్దతునిచ్చుచున్నది. సువార్తల ఆధారంగా అపొస్తలుడై యుండెనని మనకు తెలియుచున్న వాని స్వహస్తాలు మనకు ఈ ఉత్తరమును వ్రాసాయి.

"క్రీస్తు శ్రమలను గూర్చి సాక్షియై యున్నాడని" చెప్పడం ద్వారా గ్రంథకర్త తాను యింకను క్రీస్తు శ్రమల్లో పాలు పంచుకొనుచునే యునన్నట్టుగా ఉద్దేశించాడని జే. ఎస్. డి. కెల్లి (అతని అలంబనము కోసం మార్టిన్ లూథర్ మరియు కేల్విన్‌ను ఆమంత్రణము చేస్తూ) వాదించాడు. పేతురు ఒక సాక్షియై యుండెననగా, క్రీస్తు అనుభవించుచుండిన శ్రమల్లో తాను కూడ పాల్గొనుచుండెనని అర్థం.[2] దీనికి ముందర మరియు దీని తరువాత నున్న పదజాలములను గమనించినట్లయితే, అట్టి సంఘటనలలో తన పాఠకులతోపాటు గ్రంథకర్త కూడ పాల్గొనడంపైకి అవి మన సావధానమును ఆహ్వానిస్తాయి. ఈ పదజాలము ద్వారా కూడా, ఆయన మరియు తన పాఠకులు తామే స్వయంగా శ్రమల ననుభవిస్తూ క్రీస్తు శ్రమలలో కలిసి పాలుపంచుకున్నారని – కలసి సాక్ష్యమిచ్చారని – పేతురు తన పాఠకులకు గుర్తుచేయుచుండవచ్చు. ఏదియేమైనా, "సాక్షి" (*martus*) అనే పదం సామాన్యంగా ఒకడు అనుభవించి ఆ మీదట వాటి గూర్చి తన నోటి మాటల ద్వారా సాక్ష్యమిచ్చు సంఘటనలను సూచిస్తుంది. యేసు క్రీస్తు, శ్రమల ననుభవించిన తీరు గూర్చి, అపొస్తలుడు ఈ పత్రికలో ఇదివరకే సాక్ష్యమిచ్చాడు (2:21–24). క్రీస్తు శ్రమలు ననుభవించుచుండగా అతడు తన కళ్లారా చూసాడనియు, ఈ విషయాన్ని తన పాఠకులు తెలిసికొనవలెననియు గ్రంథకర్త

ఆశిస్తున్నట్టు ఈ పదజాలము అర్థమిచ్చుచున్నదని అర్థంచేసికొనడం ఉత్తమం.

అపొస్తలుని మాటలు ఉత్పత్తి విషయకము నుంచి, నిర్దిష్టమైన విషయానికి, ఆ మీదట మళ్లీ ఉత్పత్తి విషయకమునకు మళ్లుతున్నాయి. ఒక పెద్దగా, ఆయన ఇతర పెద్దలను సంబోధించాడు, కాని ఆయన దీనంతటిని నిర్దిష్టంగా ఒక సాక్షిగాను మరియు ఒక అపొస్తలుడుగాను చేసాడు (1:1). అత్యంత ప్రాముఖ్యమైన విషయమేమనగా, ఆయన వారిని తోటి విశ్వాసిగాను, **బయలుపరచబడబోవు మహిమలో పాలివాడుగాను** సంబోధిస్తున్నాడు. తన పాఠకులవలెనే, పేతురు కూడ, ప్రభువు తిరిగి రావడం, ఆయన మహిమ బయలుపరచబడటం, మరియు రానైయుండిన తీర్పు కోసం ఎదురుచూసాడు. ఆయన వెలుపటి వ్యక్తియైయున్నవాని వలె గాని, సరికదా జీవితంలో సుఖసౌఖ్యాలను అనుభవిస్తూనే శ్రమల ననుభవించుచుండిన వారికి గాని, అపొస్తలుడు తన సలహాలివ్వలేదు. ఆయన వారిలో ఒకడై యుండెను. ఆయన వారి తోటి పెద్దయై యుండెను, మరియు వారి వలెనే ఆయన తన ఆత్మను నమ్మకమైన సృష్టికర్తకు అప్పగించుకున్నవాడై యుండెను.

**వచనము 2.** అంగ్ల అనువాదమును ఆధారంగా తీసికొని, గ్రీకులో విధితమగు మాటల సంబంధాన్ని గమనించడం కొన్ని పర్యాయాలు కష్టతరమైందిగా ఉంటుంది. ఉదాహరణ **కాపరి** అని అనువదింపబడిన విధివిహితమైన క్రియా పదము, *poimainō* నుంచి పుట్టింది. ఎఫెసీయులకు 4:11లో "కాపరులు" అని అనువదింపబడిన "కాపరి" అను నామవాచకము, *poimēn* అయియున్నది. ఒక పాస్టరుగా పనిచేయడమంటే, ఒక కాపరియై యుండుట అని అర్థం. గనుక ఈ వచన ప్రారంభమును, గొఱ్ఱెల మందకు "ఒక పాస్టరువై యుండుము" లేక "ఒక కాపరివై యుండుము" అని కూడ అనువదించవచ్చు. పాస్టరు పనిచేయుమని బతిమలాడుచున్నవారిని, పేతురు ఇదివరకే తోటి పెద్దలు అని పిలిచాడు. మనముందున్న వాక్యభాగం మాత్రమే కాదు, కాని క్రొత్త నిబంధనలో మరొక చోట కూడ, "పెద్దలు" అనబడినవారు "పాస్టర్లు"తో సమానమైనవారనేది స్పష్టంగా తెలియచున్నది. ఇదే రీతిలో ఈ మాటలు ఒకదానితో మరొకటి కలుపబడియుండుట అపొస్తలుల కార్యములు 20వ అధ్యాయంలో గమనింపనగును. ఎఫెసులోని సంఘ పెద్దలను పౌలు మిలేతుకు ఆహ్వానిస్తున్నాడు (అపొస్తలుల కార్యములు 20:17). ఇతర విషయాలతోపాటు, దేవుని సంఘమును "కాయుము" లేక సంఘమునకు "కాపరత్వము వహించుము" అని ఆయన వారికి ప్రబోధం చేస్తున్నాడు (అపొస్తలుల కార్యములు 20:28). 1 పేతురు 5:2లోని అదే గ్రీకు క్రియా పదము "కాయుడి" అపొస్తలుల కార్యములు 20:28లో ప్రయోగింపబడింది.

సంఘములో ఆత్మసంబంధమైన నాయకులుగా పనులు చేయాల్సి వుండినవారికి పేరు పెట్టడానికి ప్రయోగింపబడిన పదములన్నిటిలో ("పెద్దలు," లేక "పాస్టర్లు," లేక "అధ్యక్షులులు"), "పాస్టర్లు" అనే పదము కంటె ఎక్కువ మనోరంజకమైంది సరికాదా, ఎక్కువ వర్ణనాత్మకమైంది ఏదీ లేదు. ఇశ్రాయేలు ప్రజల విషయంలోనైతే, గొఱ్ఱెల కాపరి తన గొఱ్ఱెలను కాయుచుండిన పరిస్థితి పౌరాణికమైన విషయమై యుండింది. దావీదు, రాజైన గొఱ్ఱెల కాపరి, దేవుని ప్రజలు యౌవనులు మరియు సమగ్రమైనవారై యుండిన పూర్వపు సమయం గూర్చి విన్నాడు. కీర్తనలు 23, దేవుడు తన ప్రజలైన ఇశ్రాయేలీయులకు గొఱ్ఱెలకాపరియై యున్నాడని పరిగణిస్తుంది. పరమగీతం లోని ఇశ్రాయేలు యొక్క ప్రేమ కలాపముల కవిత్వం, గొఱ్ఱెల కాపరి గూర్చిన మన:కల్పన చేత ప్రభావితమయ్యిందని

సోదాహరణంగా చిత్రీకరిస్తుంది. యేసు చెప్పిన అత్యంత చిరస్మరణీయమైన ఉపమానములు శతాబ్దాలుగా నివసించుచుండెను. ఒక గొఱ్ఱె తప్పిపోయినా లేదా అనారోగ్య పరిస్థితికి గురి అయినా, ఆయన పసిగట్టేసేవాడు. ఆయన వాటిని కాపాడుచు వాటి గూర్చి తగు శ్రద్ధ వహించుచుండెను. అవి పూర్తిగా అతని బతుకుతెరువు మరియు శ్రమానుభూతియై యుండెను.

గొఱ్ఱెల కాపరి మరియు అతని గొఱ్ఱెల గూర్చిన సనమూనా సంఘ నాయకత్వ సందర్భంలో గ్రహించబడినప్పుడు, వారు కాయుచుండు **మంద** యొక్క ఆత్మసంబంధమైన, భావోద్రేకమైన, మరియు భౌతిక అవసరతలను పెద్దలు తెలిసికొందురు. వారు వాటిని నీతి మరియు సత్యమను మార్గములలో నడిపిస్తూ మార్గదర్శకత్వం వహించుదురు. వారు ప్రధాన కాపరియైన యేసు మీద ఆనుకొందురు (5:4; 2:25), మరియు వారు ప్రతి సంఘ సభ్యుని యెదుట దైవభక్తిని ప్రదర్శించుదురు. ఒక కాపరికి 'సెలవు రోజు' అంటూ ఉండదు. ఆయన ఎల్లవేళలందు వాటితో కూడ ఉంటాడు, తనకు అప్పగింపబడినవాటి గూర్చి ఎల్లప్పుడు ఆతురతగలవాడై యుంటాడు, వాటిని ఎల్లప్పుడు కాపాడుతూ వాటి ఆరోగ్యం గూర్చి తగు శ్రద్ధ వహిస్తూ ఉంటాడు. తనకు అప్పగింపబడిన వాటిలో ఒకటి బలహీనంగా ఉన్నప్పుడు, ఆత్మసంబంధమైన గాయములను కట్టుటకు కాపరి అందుబాటులో ఉంటాడు. పెద్దలు వారు అనుకరించాల్సిన మాదిరిని, కాపరులు వారి మందలను నడిపించిన క్షేత్రాల్లో కనుగొనడానికి బదులుగా, అతి తరచుగా సంచాలకుల సహకార సంఘంలో కనుగొనడమనేది దురదృష్టకరమైన విషయమై యున్నది.

సంఘములో ఆత్మసంబంధమైన నాయకులై యుండవలసినవారి గూర్చి మరియు నాయకులు వారి పనులను నిర్వహించుట గూర్చి పేతురు, "పెద్దలు" మరియు "కాపరి" అను మాటల్లో ఎంతో కొంత తెలియజెప్పాడు. మందలిలో ఈ లక్షణాలు కనబడిన మీదటనే ఆయన **పైవిచారణ చేయుచు** అను పదజాలమును చేర్చాడు. దీని క్రియా పద రూపము సాంకేతికపరంగా గ్రీకులో ఒక అసమాపక క్రియాపదమై యున్నప్పటికిని, దానిని ఒక విధివాచకంగా, "కాపరివై యుండుము" అను దానికి సమానంతరంగా, అర్థం చేసికొనడం వ్యాకరణం రీత్యా సాధ్యమే (సంభవమే), అలాగైతే దీని అనువాదం, "మీ మధ్య నున్న దేవుని మందకు కాపరివై యుంటూ, పైవిచారణ చేయుచుండుము" అని ఉంటుంది. "పైవిచారణ చేయుము" అను పదజాలము *episkopeō* అను గ్రీకు క్రియాపదము యొక్క అసమాపక క్రియా సంబంధమైన రూపమై యున్నది. అపొస్తలుల కార్యములు 20:28, 1 తిమోతి 3:2లో మరియు మరొక చోట ప్రయోగింపబడిన ఈ పదము యొక్క నామవాచక రూపము, *episkopos* అయియున్నది. ఈ నామవాచకమును KJV "అధ్యక్షుడు" అని అనువదించుచున్నది, కాని NASB, మరియు NIV "పైవిచారణ కర్త" యని అనువదించుచున్నవి.[3] పౌలు వ్రాసిన పత్రికల్లో ఫిలిప్పీయులకు వ్రాయబడిన పత్రికల్లో మాత్రమే "అధ్యక్షులు మరియు పరిచారకులు" అని దాని అభివందన పలుకుల్లో పేర్కొనబడింది (1:1).

క్రీస్తు సంఘమును నడిపించవలసి యుండినవారికి పేరుపెట్టడానికి ఈ మూడు పదములు ("పెద్దలు," "పాస్టరు," "పైవిచారణకర్త") ప్రయోగింపబడినవి. ఇవి చిత్రిస్తున్న కళాత్మకమైన విషయం ఆసక్తికరమైందిగా ఉన్నది. "పైవిచారణకర్త" అను పదము

సంఘమును నడిపించువారు అధికారమును వినియోగించుకొనవలెననే ధ్వనింపు నిచ్చుచున్నది. వారి అధికారము కత్తులు కటారులతో కూడినది కాదు, కాని విశేషంగా అది వారి ఆత్మసంబంధమైన మరియు నైతిక మాదిరియే అయియున్నది. సంఘ జీవితంలో కష్టతరమైన తీర్మానములు చేయాల్సిన సమయములు సందర్భములు ఉంటాయి. ఇటువంటి సమయాలు సందర్భాలు వచ్చినప్పుడు, సముచితమైన ఎంపికలు చేయడానికి సంఘ పైవిచారణ కర్తలు నియమింపబడి యున్నారు. సంఘము వీరిని ప్రోత్సహిస్తూ వీరికి తోడ్పాటు నిచ్చుచుండవలెను. పౌలు, "మరియు సహోదరులారా, మీలో ప్రయాసపడుచు, ప్రభువునందు మీకు పైవారైయుండి మీకు బుద్ధిచెప్పువారిని మన్ననచేసి, వారి పనినిబట్టి వారిని ప్రేమతో మిక్కిలి ఘనముగా ఎంచవలెనని వేడుకొనుచున్నాము; మరియు ఒకనితో నొకడు సమాధానముగా ఉండుడి" అని రచించాడు (1 థెస్సలొనీకయులకు 5:12, 13).

సంఘములో ఒక పెద్దగా సేవలనందించవలెనంటే, ఒకడు తన సత్తువను మరియు సమయాన్ని అందునిమిత్తం వ్యయం చేసికొనడానికి అతడు అంకితం చేసికొనవలసిన అవసరమున్నది. ఇది కొన్ని పర్యాయములు కృతజ్ఞత లభించని పనైయుంటుంది. పెద్దలకు కొన్ని పర్యాయములు సంఘం ఆర్థిక సహాయాన్ని అందజేస్తుంది, కాని సాధారణంగా ఇలా జరుగదు. వీరి ప్రయాసం ప్రేమతో కూడినదై యున్నది. దేవుని మహిమపరచవలెననియు, ఆయన ప్రజలైనవారిని బలముగా కట్టవలెననే ఉద్ధేశంతోనే ఈ బాధ్యాత చేపట్టబడుతుంది మరియు నిర్వహింపబడుతుంది మనుష్యుల ఆత్మలను రక్షించుటలో వారు ప్రభువుతో కూడ పాలిబాగస్థులై యుండగోరుదురు. ఈ కార్యము **బలిమి చేత** చేపట్టబడకూడనిదై యున్నది. దైవభక్తిగలవారు ఈ పనిని ఇష్టపూర్వకంగా, ఉత్సాహపూరితంగా, **సిద్ధమనస్సుతో** చేపట్టవలెను, "వారు దుఃఖముతో కాక, ఆనందముతో చేయునట్లు" అని హెబ్రీ పత్రిక రచయిత చెప్పుచున్నాడు (హెబ్రీయులకు 13:17). పెద్దరికపు పరిచర్యను మంచివారు చేపట్టడం లేదంటే, వారు తక్కువ అర్హతలుగలవారు చేపట్టునట్లు తావిస్తున్నారని అర్థమవుతుంది. ఫలితం? – తరచుగా దారుణమైనవై ఉంటాయి.

పెద్దలైనవారికి సంఘం చేత ఆర్థిక సహాయం అందజేయబడుట ఆధునిక రోజుల్లో అది అసాధారణమైన అంశమై యున్నప్పటికిని, క్రొత్త నిబంధన కాలంలో అది అతి సాధారణమైన విషయమై యుండిందని స్పష్టంగా తెలుస్తుంది. పెద్దయైనవాడు "ధనపేక్షలేనివాడై" యుండవలెనని పౌలు తిమోతికి సెలవిస్తున్నాడు (1 తిమోతి 3:2-4). పరిచారకులు "దుర్లాభమును అపేక్షించువారునై యుండకూడదు" (1 తిమోతి 3:8), అలాగుననే పెద్దలు కూడ (తీతు 1:7). పెద్దలు మరియు పరిచారకులు ఉదార స్వభావముగలవారై యుండవలెనని మాత్రమే ఈ మాటలు అర్థమిచ్చినప్పటికిని, పెద్దలు, మరియు బహుశా పరిచారకులు కూడా, వారు చేయుచుండిన పనులకు తగిన వేతనము ఇయ్యబడుచుండుటనుబట్టి పౌలు వారికి ఇలా రాసాడని అనుకొనడానికి ఆస్కారమును కలుగజేయు కారణములున్నవి సంఘంలో సేవ చేయబడమనేది కేవలం ఏదో మరొక ఉద్యోగమై యున్నదను మనస్సుతో పెద్దలు వారిసేవలనందించ కూడదని పౌలు ఆశించుచుండెను.

పెద్దలకు ఆర్థిక సహాయం అందజేయబడవలెనని తెలియజెప్పు మరొక సూచన ఆయన తిమోతికి రాసిన మొదటి పత్రికలో ఇవ్వబడుచున్నది. బోధించుటకును ఉపదేశించుటకును ప్రయాసపడుచూ పనిచేయు పెద్ద యెడల అతడు రెట్టింపు ఘనతను చూపించవలెనని తన

కంటె చిన్నవాడును యౌవనుడునైన తిమోతిని పౌలు మందలించుచుండెను. బోధకులకు ఆర్థిక సహాయమును అందించుట అంశమై యుండిన సందర్భంలో కొరింథీయులకు రాసిన పత్రికలో ప్రయోగించిన అదే విధమైన భాషను పౌలు తిమోతికి రాసినప్పుడు కూడ ప్రయోగించాడు. అపొస్తలుడు ద్వితీయోపదేశకాండము 25:4ను ఉదహరించి పేర్కొన్నాడు, "నూర్చెడి యెద్దు మూతికి చిక్కము వేయవద్దు" అని చెప్పుచూ, "పనివాడు తన జీవితమునకు పాత్రుడు" అని చేర్చుతున్నాడు (1 తిమోతి 5:18; 1 కొరింథీయులకు 9:9, 14 చూడుము). కొరింథీయులకు వ్రాయబడిన మొదటి పత్రికలో, పౌలు మనస్సులో బోధకులు మెదలుచుండిరి; తిమోతికి వ్రాసిన మొదటి పత్రికలో, ఆయన పెద్దల గూర్చి మాటలాడుచుండెను. ఈ రెండు సందర్భములలోను పనివాడు జీవితమునకు పాత్రుడని తేలుచున్నది.

పౌలు వలెనే, ప్రభువు కొరకు పనిచేయు పెద్దలకు ఆర్థిక సహాయం అందజేయబడవలెనని పేతురు కూడ ఆశిస్తున్నట్లు అర్థమవుతుంది. పెద్దలు **దుర్లాభాపేక్షతో** సేవ చేయకూడదని ఆయన ఎందుకు చెప్పాడో ఇది వివరిస్తుంది. దానికి బదులుగా వారు **ఇష్టపూర్వకంగా** సేవచేయాలని చెప్పుతున్నాడు. సంఘ పెద్దలకు సంఘము తప్పనిసరిగా ఆర్థిక సహాయమును అందజేయవలెనని మనము ఒక తుది అభిప్రాయమునకు రాకూడదు. ఏది ఏమైనా, ఈ అభ్యాసం వాడుకలో ఉండిందని పౌలు మరియు పేతురు భావిస్తున్నారనేది దాదాపు స్పష్టమవుతుంది. లేదంటే, దుర్లాభాపేక్షతో సేవ చేయకూడదను మందలింపులివ్వడానికి ఏ కారణం లేదు. ఈ మందలింపు సమంజసమైనదై యున్నది ఎందుకనగా పెద్దలు చేయుచుండిన సేవలకు వారు ఆర్థిక సహాయాన్ని అందుకొనడం సామాన్యమైన విషయమై యుండింది. అలాగైతే, ఆధునిక సంఘం కూడ ఇదే పని చేయాల్సివున్నదా? పౌలు మరియు పేతురు రాసినప్పుడుండిన పరిస్థితులపై ఆధారపడియుంటుంది. సంపూర్ణ కాలము సేవ చేయడానికి పనులు ఉన్నట్లయితే, పెద్దలలో ఒకరు ఈ పరిచర్య పనులను చేపట్టడానికి సిద్ధంగా ఉన్నట్లయితే, అంలాంటి వారికి ఆర్థిక సహాయమును అందించడానికి బైబిలు సంబంధమైనవి స్పష్టమైన పూర్వనిర్దేశనములున్నవి. కొన్ని సందర్భాల్లో సువార్తికుడు ఒక పెద్దగా కూడ పనిచేయవచ్చు. ఒకడు పరిచర్య చేయడానికి సంపూర్ణ కాలం ప్రయాసపడినప్పుడు, అతడు సంఘ పెద్దయైనా లేదా బోధకుడైనా, "పనివాడు జీతమునకు పాత్రుడు."

ఆధునిక కాలంలో, అమెరికా దేశంలోని బోధకులు లేదా పెద్దలు (పెద్దలకు వేతనములియ్యబడినప్పుడు), వారందించు సేవలకు చెల్లింపబడాల్సిన వేతనముల గూర్చి చర్చింపబడినప్పుడు వారు ఆశింపబడినంత ఉన్నతమైన స్థాయిలో ఉంచబడలేదు. వారు మరొక వృత్తిని ఎన్నుకొని అందులో శిక్షణ పొందియుండినట్లయితే, ఎక్కువ వేతనం తక్కువ తలనొప్పితో హాయిగా కాలం వేల్లబుచ్చిడివారే. బహుశా. ఇదే ఉత్తమమైన మార్గమేమో? యోహాను వ్రాసిన సువార్తలో, జీతగానితో పోల్చబడిన గొఱ్ఱెల కాపరి గూర్చిన కథ యేసు చెప్పాడు (యోహాను 10:11-15). కేవలము వేతనము కొరకే పనిచేయువారికి దేవుని రాజ్యములో చోటు లేదు. వారి వేతనము గూర్చి ఎవరైనా వారిని అడిగానప్పుడు, పాత కాలం నాటి బోధకులు అవమానపరచబడుచుండిరి. గనుక వారు త్వరగా తప్పించుకోడానికి, 'జీతం కాదు గాని సహాయం లభిస్తుందని' సమాధానం చెప్పెడివారు.

"నేను బోధించడానికి నాకు ఒకరు జీతమిచ్చినట్లయితే, నేను బోధించకుండుటకు కూడ వారు నాకు జీతమియ్యవచ్చునని" వారు చెప్పుచుండిరి. జీతము మరియు సహాయము మధ్య గల వ్యత్యాసం చెప్పుకోదగినంతటిది కాదని చమత్కారంగా కొందరు వాదించుచుండిరి. వారాంతములో చెల్లించబడే జీతమును మించి, దాని కంటె ఎంతో ఎక్కువ యథార్థమైన ఉద్దేశముల కోసం ప్రయాసపడువారి చేతనే సంఘమునకు పరిచారము చేయబడవలెనని బహుశా, పౌలు మరియు పేతురు ఆశించియుందురు.

**వచనము 3.** రాజకీయ అధికారంలో, వ్యాపారంలో, సంస్థలో, లేదా సంఘంలో సహితం ఒకని చేతికి అధికారము అప్పదింపబడినప్పుడు, అది దుర్వినియోగము చేసికొనబడుటకు ఎక్కువ ఆస్కారము కలదు. అధికారము అప్పగింపబడకుండా నాయకత్వమును వహించుట అసాధ్యం. అధికారము ఒకని సొంత ప్రయోజనాల కోసం వినియోగింపబడవచ్చును మరియు కొన్ని పర్యాయములు వినియోగింపబడుతున్నది కూడా. బాధ్యతాయుతమైన నాయకత్వం లేకుండా ఏ విషయానైనా సాధించడం దాదాపు కష్టతరం లేదా అసాధ్యం గనుక, బాధ్యతాయుతమైన హోదాలలో అది ఉంచువారికి సంఘం తనను తాను అప్పజెప్పుకుంటుంది. ఈ హేతువునుబట్టియే పేతురు హెచ్చరిక ఆవశ్యకమయ్యింది. పెద్దలైనవారు **మీకు అప్పగింపబడినవారి పైన ప్రభువులైనట్టుండకూడదని** అపొస్తలుడు చెప్పుచున్నాడు.

పెద్దలు, యజమానులు కారు. పెద్దలైనవారు, వారి మొదటి నిబద్ధత వారిని విలువపెట్టి కొనిన ప్రభువు పట్ల గల ఆత్మసంబంధమైన కుటుంబమును నడిపిస్తున్నారు (1 కొరింథీయులకు 6:20). పోలీసు అధికారన్ని రాజకీయ నాయకులు చెలాయించినట్లుగా, సంఘ పెద్దలు చెలాయించలేరు. సంఘం ఒక వ్యాపారమై యున్నదన్నట్టుగా సంఘపెద్దలు దానిని డబ్బుతో తమ అధీనంలో ఉంచుకొనకూడదు. వారి నైతిక మరియు ఆత్మ సంబంధమైన ఉనికి మరియు యేసు వారికిచ్చు ఉపకారబుద్ధితో కూడిన అధికారం ఆధారంగానే వారు నాయకత్వం వహిస్తారు. 'సంఘ పెద్ద' యను హోదాను చేపట్టడం ప్రభువులైనట్టు ప్రవర్తించడానికి కాదు; దాసులగుటకే అది ఇవ్వబడింది. ప్రభువు పలికిన పదములను పేతురు విన్నందునుబట్టియే దాని ఆధారంగా పేతురు సంఘ పెద్దలను ఈ విధంగా మందలించుట సాధ్యామే:

> "అన్యజనులలో అధికారులని యెంచబడినవారు వారి మీద ప్రభుత్వము చేయుదురు; వారిలో గొప్పవారు వారి మీద అధికారము చేయుదురని మీకు తెలియును. మీలో అలాగుండకూడదు, మీలో ఎవడైనను గొప్పవాడై యుండగోరిన యెడల వాడు మీకు పరిచారము చేయువాడై యుండవలెను" (మార్కు 10:42, 43).

యేసు మరియు పేతురు కూడ "ప్రభువులైనట్టుండక" అని అనువదింపబడిన అదే గ్రీకు పదమును (*katakurieuō*) ప్రయోగించారు.

"మీకు అప్పగింపబడిన" అను పదజాలము యొక్క అర్థమునకు సంబంధించి చెప్పుకోదగినంత చర్చ జరిగింది. పెద్దలకు నియుక్తము చేయబడిన "అప్పగింత" యొక్క లక్షణమేమైమైయున్నది? "మీకు" అను మాట NASB అనువాదకుల చేత చేర్చబడినదనియు, "అప్పగింపబడిన" అను మాట బహువచనంలో, "అప్పగింపబడినవారు" (*tōn klērōn*)

అయియున్నదనియు గుర్తించుట వలన కలుగుతున్న కష్టం మరింత స్పష్టమవుతుంది. ఈ పదము యొక్క అక్షరార్థం “చీట్లు” అయియున్నది, ఉదాహరణ యూదా స్థానంలో మత్తీయను ఏర్పరచుకొనడానికి చీట్లు వేయబడినవి (అపొస్తలుల కార్యములు 1:26). “నియుక్తము చేయబడిన భాగము” అని అర్థమిచ్చునట్లు ఈ పదము రూపకాలంకార దృష్టికోణంలో ప్రయోగింపబడింది, బహుశా అది ఏదైన ఒక స్వాస్థ్యము లేదా అప్పగింపబడిన ఒక బాధ్యతా పరిధి గూర్చినదై యుండవచ్చు.[4]ఒక సంఘ సమావేశములోపలే, ఒకొక్క పెద్ద ఒక నిర్దిష్ట సంఖ్యకు బాధ్యుడై యుండునట్లు, సంఘ సభ్యులను పెద్దలు విభాగించుకుందురని ఈ పదము సూచింస్తుందని కొందరు చెప్పుచుండిరి. ఈ అర్థం సంభావ్యం కాదు, ఎందుకనగ ఇది క్రొత్త నిబంధనలో ఎచ్చటైనను ప్రయోగింపబడినట్లు తెలియని ప్రయోగమై యున్నదనే కారణ తప్ప మరొకటి లేదు. ప్రపంచం మొత్తం ప్రభువు సంఘము యొక్క పరిధియై యున్నదని పేతురు పరిగణించుట ఎక్కువ సంభావ్యమైనదై యున్నది (5:9). పెద్దలకు “అప్పగింపబడినవారు” అని పేతురు చెప్పుచున్నవారు, “నానా విధములైన పెద్దల, లేద గుంపుల శ్రద్ధ క్రింద ఉండిన సార్వత్రిక మందలోని భాగమై యుందురు.”[5]

“[వారికి] అప్పగింపబడినవారిపైన ప్రభువులైనట్టుండుటకు” బదులుగా, వారు **మందకు మాదిరులై యున్నారని** పెద్దలు తమ్మును తాము రుజువుపర్చుకొనవలెను. వారు దాని గూర్చి మాటలాడక మునుపు, క్రైస్తవుడై యుండుటకు తగిన ప్రవర్తనను వారు ప్రదర్శించడమనేది మంచి నాయకులలో స్వతఃస్సిద్ధమైనదై యుంటుంది. ఇచ్చట “మాదిరి” అని అనువదింపబడిన గ్రీకు పదము 2:21లోని పదమునకు భిన్నమైనదై యున్నప్పటికిని, అందులోని ఆలోచన మాత్రం అదే. పెద్దలు, క్రైస్తవులందరి వలెనే, వారి మాదిరిని క్రీస్తు నందు కలిగియున్నారు, కాని వారు నాయకులై యున్నారు గనుక, వారు మాదిరులై యుండవలసిన ప్రత్యేక బాధ్యతగలవారై యున్నారు. వారి ప్రార్థనా జీవితంలో, లేఖనముల గూర్చి వారికి గల తెలివిలో, నశించినవారి యెడల వారికి గల ఆతురతలో, వారికి గల సహనము మరియు ప్రార్థనా జీవితంలో, లేఖనముల గూర్చి వారికి గల తెలివిలో, నశించినవారి యెడల వారికి గల ఆతురతలో, వారికి గల సహనము మరియు దీర్ఘశాంతములో, వారి పవిత్రమైన స్వభావంలో, పెద్దలైనవారు వారికి అప్పగింపబడినవారి యెడల “నమూనా”యై (*tupos*) యుండవలసినవారై యున్నారు. తన హక్కువలను దృఢీకరించుకొనుటకు ఆయన నిరాకరించినప్పుడు, ఆయన సంఘమునకు మాదిరియై యుండవలెనను ఆశయంతోనే అలా చేసాడని పౌలు థెస్సలొనీకయులకు చెప్పాడు (2 థెస్సలొనీకయులకు 3:9). క్రైస్తవ నాయకత్వమునకు, “అధికారము” ఆచరణాత్మకమైన పదము కాదు; “పరిచారము చేయుట” వారి ఆచరణాత్మకమైన పదమై యున్నది. “ఇది కాదు … కాని ఇది” అను నమూనాలో పేతురు ప్రయోగించిన మూడు పదజాలముల పరంపరలో ఇది మూడవది. పెద్దలు (1) బలిమిచేతకాక ఇష్టపూర్వకముగా, (2) దుర్లాభాపేక్షతోకాక సిద్ధమనస్సుతో, మరియు (3) ప్రభువులైనట్టుండక మందకు మదిరులుగా వారి సేవలనందించవలసినవారై యున్నారు.

**వచనము 4.** వారికి మాదిరి క్రీస్తే అని పేతురు పెద్దలకు గుర్తుచేస్తున్నాడు. వారు కాపరులైయున్నప్పటికిని, ఆయన **ప్రధాన కాపరియై** యున్నాడు. యేసును “మీ ఆత్మల కాపరి మరియు అధ్యక్షుడు” అని పేతురు అదివరకే సంబోధించాడు (2:25). పెద్దలు

మందను కాయుదురు, కాని యేసు కాపరులకే కాపరియై యున్నాడు. హెబ్రీ పత్రిక రచయిత యేసును, "గొఱ్ఱెల గొప్ప కాపరి" అని వర్ణిస్తున్నాడు (హెబ్రీయులకు 13:20). ఆయనను వెంబడించినవారికి నాయకత్వం వహించుట, వారిని కాయుట, వారిని మేపుట విషయంలో యేసు నమ్మకమైనవాడుగా తన బాధ్యతను నిర్వర్తించాడు గనుక, పెద్దలైనవారు క్రీస్తు మాదిరిని అనుసరించవలెనని పేతురు బతిమాలుతున్నాడు.

క్రైస్తవుడు కలిగియున్న వరములు ఏవైనప్పటికిని, వాని కొరకు ప్రభువు ద్వారములు తెరచు అవకాశములు ఏవైనప్పటికిని, తన దీవేనలను వాడుకొను విషయంలో వాడే బాధ్యుడై యున్నాడు. "ఎవనికి ఎక్కువగా ఇయ్యబడెనో, వాని యొద్ద ఎక్కువగా తీయజూతురని" యేసు సెలవిచ్చాడు (లూకా 12:48). పెద్దలకు దేవుడు గొప్ప దీవెనలను మరియు గొప్ప బాద్యతలను అప్పగిస్తాడు. పెద్దలైనవారు తమ కర్తవ్యములను నమ్మకమైన విధంగా నిర్వర్తించినప్పుడు "ప్రధాన కాపరి" వారికి ప్రతిఫలముల విచ్చునని పెద్దలు గుర్తుచేయబడుతున్నారు. వారు ఆయన నుంచి **వాడబారని మహిమ కిరీటము పొందుదురు**.

క్రొత్త నిబంధనలో "కిరీటము" అని అర్థమిచ్చునట్లు రెండు పదములు అనువదింపబడినవి. వీటిలో అత్యంత సామాన్యమైనది, ఎక్కువగా, *stephanos* అయి.ఉన్నది. దీని ప్రాథమిక అర్థం, "విజేత మాల." దాదాపు గ్రీకు భాష మాటలాడుచుండిన పట్టణములన్నియు వారి సొంత క్రీడాకారులు పొరుగు పట్టణములకు సంబంధించిన క్రీడాకారులకు వ్యతిరేకంగా పోటీలలో పాల్గొనుచుండిన ఆటలకు ఆర్థిక సహయమును అందించడం ద్వారా ప్రోత్సహించు బాధ్యత వహించినవి. దీనికి తోడుగా, గ్రీకులందరి కొరకు ఉద్దేశింపబడిన "సర్వ గ్రీకు జాతీయ సమాఖ్య" ఆటలు ("Pan-Hellenic" games) అని పిలువబడిన వేడుకలు గ్రీకులు జరుపుకొనుచుండిరి. వీటిలో ఒలింపియ అనేది అత్యంత పాత క్రీడలై యున్నవి. ఈ పోటిల్లో, బహుమతి ప్రధానమునకై 'రెండవ స్థానము' అనేది లేదు. విజేతకు సాంప్రదాయికమైనది మరియు క్రీడలు నిర్వహింపబడుచుండిన ఆ ప్రాంతంలో స్థానికంగా లభించే పచ్చని ఆకులతో అల్లబడిన ఒక మాల ధరింపజేయబడింది. "కిరీటము" అని అనువదింపబడిన రెండవ పదము ప్రకటన గ్రంథంలో మాత్రమే ప్రయోగింపబడింది. అది *diadēma*. "పరిపాలకుని కిరీటము" అనేది దీని సరైన అర్థమై యున్నది. ఇది ఐశ్వర్యము మరియు అధికారమును సూచిస్తుంది. ఈ రెండు పదముల మధ్య గల తారతమ్యమునకు ఎల్లప్పుడు ఎక్కువ ప్రాధాన్యత ఇయ్యబడదు. ఈ విధంగా ప్రకటన 14:14లో, యేసు సువర్ణ కిరీటమును (*stephanos*) ధరించియున్నాడు, కాని ప్రకటన 19:12లో, ఆయన అనేక కిరీటములను (*diadēma*) ధరించియున్నాడు.

యేసు ధరించిన ముళ్ల కిరీటము ఒక *stephanos* అయియుండింది (మత్తయి 27:29). జనసమూహము ఆయన యెదుట తలలు పంచుచు ఆయనను "యూదుల రాజుగా" ఘోషిస్తూ అపహసించారు. స్పష్టంగా ఈ సందర్భములోని "కిరీటము" ఒక పరిపాలకుడు ధరించు కిరీటమని అర్థంచేసికొనబడుతుంది. సరిగా చెప్పుకుంటే, పరిపాలకుడు ధరించు కిరీటము *diadēma* అయియుండింది, కాని ఈ మాటలు కొన్ని సందర్భాల్లో ఎలా ఆదానప్రదానాలుగా మార్చబడినవో గమనించడం కష్టతరమేమీ కాదు. "కిరీటము" అను పదము యొక్క అర్థం, అంశము విశ్వాసులకు ఇవ్వబడు పరలోక ప్రతిఫలమై యున్నప్పుడు, అది కేవలము విద్యావిషయక ఆసక్తిగలది కాదు. క్రైస్తవులు నిరీక్షింస్తున్న ప్రతిఫలము క్రైస్తవ

జీవితము యొక్క విలువలు మరియు ఆదర్శముల గూర్చి ఎంతో తెలియజెప్పుతుంది. "కిరీటము" అను మాట క్రీడల్లో గెలుపొందిన వానికి ధరింపజేయబడు "విజేత మాల" అని అర్థమిస్తుందా, లేక రాజు ధరించు "కిరీటము" అని అర్థమిస్తుందా, ఈ తేడా అది చెప్పబడే విధానం ద్వారా తెలుస్తుంది. అది మొదటి కోవకు చెందిన అర్థమిచ్చినట్లయితే, క్రైస్తవుడు ధరించు "కిరీటము" అతని విజయమును సూచిస్తుంది. క్రీస్తునందు విశ్వాసి, పాపము మరియు మరణమును గెలిచిన విజేతయై యున్నాడు. అది ఒక "diadem" ను, అనగా ఒక పరిపాలకుడు ధరించు కిరీటమును సూచించినట్లయితే, అది క్రైస్తవులు పరలోక మండలమందలి ఐశ్వర్యము మరియు అధికారమును ఆనందంగా అనుభవించుట పై గురిపెట్టుదురను సూచన నిస్తుంది.

"ప్రధాన కాపరి" "వాడబారని మహిమ కిరీటమును" ఇచ్చునని పేతురు చెప్పడం గమనార్హమైన విషయమై యున్నది. ఒక diadem, అనగా ఒక పరిపాలకుడు ధరించు కిరీటము వాడిపోవాలని ఎవరు ఆశించరు. అది సువర్ణముతో చేయబడి వెలగల రాళ్ళు పొదుగబడినదై యుంటుంది. దాని కాంతి తగ్గవచ్చు లేదా అది మురికి కావచ్చు కాని అది వాడబారదు. మరొక ప్రక్క, పచ్చని ఆకులతో చేయబడిన కిరీటము, అంతలోనే వాడిపోతుంది. పేతురు వలెనే, పౌలు కూడ పరలోక సంబంధమైన ప్రతిఫలము అక్షయమగు మాలయై యున్నదని ప్రస్తావించాడు (1 కొరింథీయులకు 9:25). పచ్చని ఆకులు సుళువుగా భంగురమవుతాయి, అవి త్వరగా క్షయించిపోతాయి. కిరీటము విశ్వాసులకు పరలోక సంబంధమైన ప్రతి ఫలమై యుంటుందని పేతురు లేదా పౌలు దాని గూర్చి మాటలాడినప్పుడు, ఈ ఇరువురు కూడ విజయమునకు సంబంధించిన ఆలోచనను తెలియజెప్పాలని ఆశిస్తున్నారు, పరిపాలనకు సంబంధించింది కాదు. వారు ఈ లోకంలో ఇతరులపై ప్రభువులైనట్టుండవలెనని అధికారం కొరకు క్రైస్తవులు గురిపెట్టుకొన్నట్లయితే, రానైయున్న యుగంలో వారు ప్రభువులైనట్టు ఉండాలని ఎందుకు ఆశిస్తారు? "కిరీటము" అనగానే ఐశ్వర్యము మరియు అధికారమే అను అభిప్రాయం క్రైస్తవుల ఆలోచనా ధోరణిలోనికి చొరబడింది. ఈ విషయాన్ని విశ్వాసులు వారు పాడుచుండు పటల్లోను, చేయుచుండు ప్రార్థనల్లోను కనుపర్చుచుందురు, కాని అదొక పొరపాటైన ఆదర్శమును సూచిస్తుంది. పరలోక సంబంధమైన ప్రదేశం ఎలాంటిదై యున్నప్పటికిని, సమాధానకర్తయగు అధిపతి అనుగ్రహించు ప్రతిఫలమునకు "ఒక మేడ, ఒక పదులైన నిలువుటంగీ, మరియు ఒక కిరీటము" అతి అరుదుగా సంకేతమై యుంటుంది. దాని సంకేతం విశ్రాంతి, విజయము, మరియు సేవభావమై యుండును.

### దీనమనస్సు అను వస్త్రము ధరించుకొనుడి (5:5-8)

**5చిన్నలారా, మీరు పెద్దలకు లోబడియుండుడి; మీరందరు ఎదుటివానియెడల దీనమనస్సు**
**అను వస్త్రము ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడి; దేవుడు అహంకారులను**
**ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును. 6దేవుడు తగిన సమయమందు మిమ్మును**
**హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీనమనస్కులై యుండుడి. 7ఆయన**
**మిమ్మునుగూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయనమీద వేయుడి.**
**8నిబ్బరమైన బుద్ధి గలవారై మెలకువగా ఉండుడి; మీ విరోధియైన అపవాది గర్జించు**
**సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు.**

పెద్దలు నడిపించవలెనంటే, వారిని వెంబడించడానికి ఇష్టపడేవారుండాలి. సంఘము ఒకే మనస్తత్వంగలవారి రాజ్యమై యున్నది. అది దేవునికి మరియు దేవుడు వారి ముందుంచిన ఆదర్శములకు అంకితం చేయబడింది. ఇందులో దౌర్జన్యంగాని, బలవంతం గాని లేదు. గర్వము మరియు దురహంకారము దేవునికి వ్యతిరేకమైన మనోనిర్మాణమునకు మౌలికమైన విషయాలనేది నిజమైనట్లయితే,[6] దేవుడు ఆమోదించిన మనోనిర్మాణమునకు వినయము మరియు లొంగుబాటు పూర్వాకాంక్షితములై యున్నవని చెప్పుకొనక తప్పదు. లోబడుట అనేడి లాభసాటిగా ఉండులాగున బేరమాడినట్లుండవచ్చు. లోబడాలంటే, కనీసం ఆ సమయంలోనైనా, ఇతరుల తీర్పులను మన్నిచడానికి ఇష్టపడాలి. ప్రజలు ప్రభుత్వములకు లోబడుట (2:13–17), దాసులు తమ యజమానులకు (2:18–20), మరియు భార్యలు తమ భర్తలకు లోబడుట (3:1–7) గూర్చి పేతురు ఇదివరకే రచించాడు. ఇచ్చట, చిన్నలైనవారు పెద్దలైనవారికి లోబడవలెనని పేతురు వారిని విన్నవించుకుంటున్నాడు. క్రైస్తవుల విషయంలో, లోబడుట ఇష్టపూర్వకంగా జరిగే విషయం, బలవంతం చేయబడదు. అది దేవుని యెదుట దీన మనస్సుతో నిలువబడి యున్న దాని స్వాభావికమైన పర్యవసానమై యున్నది. అది జీవితం ఒక మర్మమని, జననం మరియు మరణం, లేదా ఈ మధ్యలో జరిగే అనేక విషయాలపై మనకు అధీనం లేదని, గుర్తించడం.

**వచనము 5.** సంఘములోని నాయకులను గుర్తించడానికి పెట్టబడు పేర్లలో "పెద్దలు" ఒకటి గనుక, లోబడుట గూర్చిన తన సలహాను పేతురు **చిన్నవారికి** ఇవ్వడం సహజమే. సంఘములోని నాయకత్వము పురుషుల చేత చేపట్టబడవలెనేది ఈ వచనముల ధ్వనింపై యున్నది. మనస్సు మళ్లిన పురుషులు నడిపించవలెను గనుక, సంఘ పరిపాలనా విషయాలలో లోబడుట గూర్చిన మందలింపు చిన్నవారికి ఇవ్వబడుతుంది. ఆధునిక పాశ్చాత్య సంస్కృతిలో స్త్రీలు పౌర, ఆర్థిక, మరియు సంఘ జీవితములో ఎక్కువ చురుకుగా పాల్గొనుచున్నారు గనుక, లోబడుటకు ఇవ్వబడుతున్న పిలుపు వారికి కూడ వర్తిస్తుంది.

పేతురు తనను తాను "యౌవనులైన పురుషులకు" (*neos*) సంబోధించుటలేదు కాని "చిన్నవారికి" (*neōteros*) సంబోధించుచున్నాడనేది గమనార్హమైన విషయమై యున్నది. తానుపయోగిస్తున్నా పదములు పూర్తిగా సమానాంతరమైనవి కావని అపొస్తలుడు గుర్తిస్తున్నందునుబట్టి బహుశా ఆయన తులనాత్మకమైన విశేషణమును ఉపయోగించుచుండవచ్చు. "చిన్నవారు" అనేది కాలక్రమానుగతమైన వయస్సుకు సంబంధించిన విషయమై యున్నది, కాని "పెద్దలు" అనేది సంఘములోని ఒక పదవికి సంబంధించినదై యున్నది.[7] **మీరు పెద్దలకు లోబడియుండుడి** అను మాటలు సంఘములోని పదవిని సూచిస్తుందా, దాని వుత్పత్త్యర్థం ప్రకారమైన అవగాహన చొప్పున వృద్ధులైన పురుషులకు కాదేమో అనే సందేహం కలుగుతుంది. "పెద్దలు" కానివారైన క్రైస్తవులు వారి నాయకుల తీర్పులను మన్నిచవలెననియు, వారు చేసే ఎంపికలలో వారికి మద్దత్తు పలుకవలెననియు, వారు చేసే పనులనుబట్టి వారికి మర్యాద ఇవ్వవలెననియు, వారి పక్షాన ప్రార్థించవలెననియు పేతురు పిలుపు నిచ్చుచున్నాడు.

లోబడుట అనగా కించపరచబడుట అని యోచించువారికి, లేక నియమింపబడిన పెద్దల అభిప్రాయముల కంటె వారి సొంత అభిప్రాయములే మిన్నయైనవని అనుకొనువారికి, దీన మనస్సు అనేది ఒక సద్గుణమని పేతురు గుర్తుచేయుచున్నాడు. **మీరందరు, ఎదుటివానియెడల**

**దీనమనస్సు అను వస్త్రము ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడి.** పెద్దలకు లోబడుట అనే విషయాన్ని అపొస్తలుడు, విశ్వాసులందరిని వారి సంబంధములనుబట్టి వర్ణించవలసిన మనోగతమను విశాలమైన గొడుగు క్రింద ఉంచుతున్నాడు. "వస్త్రము ధరించి మిమ్మును మీరు అలంకరించుకొనుడి" అని అనువదింపబడిన మాట (*enkomboomai*) ఒక అరుదైన మాటయై యున్నది, అది క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే అగుపిస్తుంది. అది నిర్దిష్టంగా ఒకని చుట్టు కట్టబడు వదులు చొక్కా లేక మురికికాపు దుస్తు వలె కట్టబడు వస్త్రమును సూచిస్తుంది. యేసు దీని మనస్సు గూర్చి ఉపదేశించడం మాత్రమే కాదు; ఆయన దానిని అక్షరాలా చూపించాడని ఇది గుర్తుచేస్తుంది. ఆయన సిలువవేయబడక మునుపటి రాత్రి ఆయన మరియు ఆయన శిష్యుల పాదములు కడిగాడు. ఇంకా, "కాబట్టి ప్రభువును బోధకుడనైన నేను, మీ పాదములు కడిగిన యెడల, మీరును ఒకరి పాదములను ఒకరు కడుగవలసినదే. నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితినను" మాటలతో ఈ కార్యమును ముగించాడు (యోహాను 13:14, 15). "మీరందరు ఎదుటివాని యెడల దీనమనస్సు అను వస్త్రము ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడని" పేతురు ఇచ్చుచున్న మందలింపు విషయంలో, యేసు జీవితం ఒక వ్యాఖ్యానమై యున్నది.

ఆయన ఈ పత్రికలో ఇతర సందర్భాల్లో చేసినట్టుగానే (1:24, 25; 2:6–8; 3:10–12). పేతురు తన మందలింపులకు మద్దతిస్తూ లేఖనములలోని ఉదాహరణములతో వాటిని ధృవీకరించాడు. ఇది సామెతలు 3:34 (LXX)లో నుండి తీసికొనబడింది: **అపహాసకులను ఆయన అపహసించును, దీనుని యెడల ఆయన దయ చూపును.** ఇదే వాక్యభాగమును యాకోబు కూడ ఉదహరించి చెప్పాడు (యాకోబు 4:6). పేతురు రాసిన మొదటి పత్రిక మరియు ప్రభువు సహోదరుడు రాసిన పత్రిక మధ్య గల సంబంధమును తెలియజేసే అనేక ఆసక్తికరమైన విషయాలలో ఇది ఒకటై యున్నది. "గర్వము" అనేది "దీనమనస్సు"కు వ్యతిరేకమని సామెతల గ్రంథంలో నుంచి తీసికొనబడిన ఉదాహరణము సూచిస్తుంది. ఏది ఏమైనా, సమకాలీన ప్రయోగంలో "గర్వము" కొన్ని పర్యాయములు చక్కగా నిర్వర్తింపబడిన ఉద్యోగంలో లభించే సంతృప్తిని, లేదా ఆత్మాభిమానము గూర్చిన అవగాహనను సూచింపవచ్చు. "దేవుడు అహంకారులను ఎదిరించి, దీనులకు కృప అనుగ్రహించును" అనే అనువాదం పేతురు ఆరోపణను బలపర్చుతుంది. "దీనమనస్సు," పెద్దకు "లోబడుటకు" ఇష్టపడువారిని సూచిస్తుంది, కాని ఉదహరించి పేర్కొనబడిన విషయం, లోబడుట యను విషయమును మరొక స్థాయికి తీసికొని వెళ్లుచున్నది. అది వారి మనస్సును తమ సొంత విషయాలపైనే కేంద్రీకరించక ఇతరుల అవసరతలను తీర్చుటకు ప్రయత్నించు దేవుని ప్రజల లక్షణమై యున్నది. "ఒకనితో నొకడు మనస్సు కలిసి యుండుడి; హెచ్చువాటియందు మనస్సుంచక, తగ్గువాటియందు ఆసక్తులై యుండుడి. మీకు మీరే బుద్ధిమంతులమని అనుకొనవద్దు" (రోమీయులకు 12:16).

**వచనము 6.** పేతురు సంబోధిస్తున్న సంఘాల్లో ఈ క్రింది విధమైన సామెత చెప్పుకొనబడియుండవచ్చును: **దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు, ఆయన బలిష్ఠమైన చేతి క్రింద దీనమనస్కులై యుండుడి.** ఈ మాటలు లోకోక్తియై యుండియున్నట్లయితే, ఇదే విధమైన మాటలు యాకోబు ఎందుకు ప్రయోగిస్తున్నాడో మనకు

అర్థమవుతుంది (యాకోబు 4:10). ఒకడు తననుతాను తగ్గించుకొనడానికి ఇష్టపడుట, లోబడుటకు గల వాని ఇష్టముతో సంబంధం లేని విషయమేమీ కాదు. అది ఏ స్థాయిలో (పౌర ప్రభుత్వానికి, ఇంటిలో, లేదా సంఘంలో) లోబడుట గూర్చినదైనా, ఒకడు దేవునికి లోబడుటకు ఇష్టపడుటపై అది ప్రభావం కలిగియుంటుంది. "దేవుని బలిష్ఠమైన చేతి క్రింద" దీనమనస్సు కలిగి యుండుటకు ఇష్టపడకపోవుట, మానవుడు మొదటి నుంచి కూడ దేవునికి విరోధముగా ప్రదర్శించుచుండిన తిరుగుబాటుతనమునకు మూలమై యున్నదని చెప్పుకొనడంలో తప్పేమీ లేదు. దేవుని ప్రజలు ఆయన యెడల నిశ్చేష్టమైన, సణుగుడుతో కూడిన విధేయతను చూపించుటకు మించిన దాని కొరకు దేవుడు పిలుపునిచ్చుచున్నాడని ఈ వాక్యభాగము ధ్వనిస్తుందని అలన్ ఎమ్. స్టిబ్స్ గమనించినది సరైనదే. ఆయన ప్రజలు చురుకుగా పాల్గొనుచుండుటను, ఆయన యందు నమ్మకముంచుటకు ఇష్టపడుటను, వారి విశ్వాసమును దేవుడు కోరుతున్నాడు.[8] ఒకడు దేవుని యెదుట తనను తాను హెచ్చించుకొన్ని ఆయన తీర్పును ఎదుర్కొనుట దీని ప్రత్యామ్నాయమై యున్నది.

అది అన్యోన్యంగా విపరీతార్థముగలదైనప్పటికిని, తగ్గించుకొనడమే హెచ్చింపబడుటకు గల మార్గమై యున్నది. మానవజాతి యొక్క అనుదిన అనుభవం ఈ సూత్రానికి సాక్ష్యమై యున్నది: "తన ప్రాణమును ప్రేమించువాడు దానిని పోగొట్టుకొనును, ఈ లోకములో తన ప్రాణమును ద్వేషించువాడు నిత్యజీవము కొరకు దానిని కాపాడుకొనును" (యోహాను 12:25). తన సమస్త శక్తులను తన సొంత ప్రాణం యొక్క సుఖానుభూతుల కోసం అంకితం చేసుకొనువాడు జీవితంలో అనుభవించాల్సిన సమస్త మంచితనాన్ని పోగొట్టుకొనును. స్వయం ప్రశంస ఎన్నడూ పనికిరాదు. విశ్రాంతి తీసికొనుచుండిన తన శత్రువు దాదాపు తన కైవశంలో ఉన్నప్పుడున్నంతటి కంటె ఎక్కువ భక్తిగా దావీదు ఎప్పుడు ఉండలేదు మరియు ఆ సందర్భంలో ఆయన పలికిన మాటలను ఇలా చెప్పుకొనవచ్చు, "అతనిని దేవుడు ఏర్పాటుచేసాడు. గనుక దేవుడు అతనిని హెచ్చిస్తాడో లేక తగ్గిస్తాడో, అది ఆయన ఇష్టం. నేను మాత్రం దేవుని చేత అభిషేకింపబడినవాని మీదికి నా చెయ్యి ఎత్తను" (1 సమూయేలు 26:9-11 చూడుము). విందు భోజనమునకు వెళ్లి అత్యంత ముఖ్యమైన స్థానంలో కూర్చోడానికి వెదకుచుండిన ఒకని గూర్చి యేసు ఒక ఉపమానం చెప్పాడు. ఆయన చెప్పుచుండిన ఉపమానం ముగింపులో పేతురు మాటలవలెలేని మాటలు పలికాడు: "తన్ను తాను హెచ్చించుకొను ప్రతివాడును తగ్గింపబడును, తాన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడును" (లూకా 14:11).

**వచనము 7. మన చింత యావత్తు ఆయన మీద వేయడం** ద్వారా ఒకడు తనను తాను తగ్గించుకొనడం, స్వయం ప్రశంసకు విరుద్ధమైన ప్రతిపాదనయై యున్నది. "మీ చింత యావత్తు ఆయన మీద వేయుడి" అనే KJV అనువాదం, సరైన అర్థాన్ని ఇవ్వడం లేదనిపిస్తుంది. ఆధునిక ఆంగ్లంలో "చింత" అనేది ఒకడు మరొకని గూర్చి చేసే విషయమై యున్నది. చింతించడం ఒక మంచి పనే. పేతురు ప్రయోగిస్తున్న మాటకు "ఆత్రుత" (*merimna*) అని అర్థం, ఇది మంచిది కాదు. ఆతురపడుటకు, చింతించుటకు, జీవితంలోని అనిశ్చయముల చేత అణచబడుటకు గల ఉన్ముఖత మనిషి నియమములో కూరుకపోయి యున్నది. అది "మానవుని అనుదిన జీవితంలో వాని మీదకు వచ్చి పడుతున్న పేదరికము, ఆకలి మరియు ఇతర కష్టాల పట్ల వాని స్వాభావికమైన ప్రతిస్పందనయై యున్నది. వాని

మీద పెట్టబడుతున్న భారముల చేత అణగద్రొక్కబడుచున్నవాడై, వాడు దాని యెదుట నిస్సహాయుడుగా, నిస్సత్తువగలవానిగా నిలబడుతున్న తన తల రాతను విడిచిపెట్టబడినాడని మానవుడు భావించుకొనుచున్నాడు."[9] వారు తమ తల రాతకు లేదా అదృష్టమునకు పాలుచేయబడలేదంటూ పేతురు పాటకులకు అభయమును కలుగజేయుచున్నాడు. లోకం దేవుని అదుపులో ఉన్నది; మనము మన కష్టాలను ఆయన మీద వేయవచ్చు.

అది సూటిగా ఉదహరించి చెప్పబడనప్పటికిని, పేతురు తన మాటల విషయంలో కీర్తనలు 55:22పై ఆధారపడుతున్నట్లు అగుపిస్తుంది: "నీ భారం యెహోవా మీద మోపుము అప్పుడు ఆయనే నిన్ను ఆదుకొనును." అనేక కీర్తనలు కూడ పేతురు ఆహ్వానమును స్థిరపరచు బలముగల మందలింపుల నిచ్చుచున్నవి, ఉదాహరణ "తనకు మొఱ్ఱపెట్టువారి కందరికి, తనకు నిజముగా మొఱ్ఱపెట్టువారి కందరికి యెహోవా సమీపముగా ఉన్నాడు" (కీర్తనలు 145:18). మాటల తీరు దగ్గర దగ్గరగా లేకున్నప్పటికిని, మత్తయి 6:25–34లోని రసయమయమైన భావం అదే విధంగా ఉన్నది: "ఏమి తిందుమో యేమి త్రాగుదుమో అని మీ ప్రాణమును గ్రూర్చియైనను ఏమి ధరించుకొందుమో అని మీ దేహమును గూర్చియైనను చింతింపకుడి; ఆహారము కంటె ప్రాణమును, వస్త్రము కంటె దేహమును గొప్పవి కావా?" (మత్తయి 6:25). పేతురుకైతేనేమి యేసుకైతేనేమి, "ఆతురత అంటే, దేవుడు మన సంక్షేమమును చూచుకొనలేకపోతున్నాడు లేక పట్టించుకొనడం లేదనే కుటిలమైన ఒక దురారోపణయై యున్నది."[10]

దేవుని ప్రజలైనవారు విశ్వాస స్థైర్యంతో వారి ఆతురతల నన్నింటిని ఆయన మీద ఎందుకు వేయలో చెప్పడానికి ఒక మంచి కారణమున్నది. **ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక** అని చెప్పుతూ అపొస్తలుడు తన పాఠకులకు హామీ ఇచ్చుచున్నాడు. ఒకడు క్రీస్తు నామమును ధరించుట వలన హింసలు ఎదుర్కొనడం, పేతురు యొక్క తొలి పాఠకులు ఎదుర్కొనినట్లుగా, లేదా ఆర్థిక అభద్రతకు గురియైనప్పుడు, లేదా వ్యాధులు మరియు మరణము ఎదురైనప్పుడు - క్రైస్తవుడు ఎదుర్కొను ఆతురత అది ఏదైనప్పటికిని, దేవుడు వాని గూర్చి బయలుపరచబడిన దేవుడు ఆయన ప్రజలకు వ్యక్తిగత తండ్రియై యున్నాడు. ఆయన సకల సృష్టిని సృజించి, ఆ మీదట దానిని అలాగే వదిలివేసిన ఆసక్తిలేని లేదా ఆసక్తిచూపని సర్వాధికారి కాదు. ఆయన తన ప్రజల జీవితాల్లో జీవిస్తున్నాడు. కటాక్షముతో కూడిన ఆయన ఆతురత ఎల్లప్పుడు పనిచేయుచునే యున్నది. "దేవుడు ప్రేమాస్వరూపియై యున్నాడు, ప్రేమయందు నిలిచియుండువాడు దేవునియందు నిలిచియున్నాడు, దేవుడు వానియందు నిలిచియున్నాడు" (1 యోహాను 4:16). సొలొమోను జ్ఞానము అని పిలువబడే అప్రమాణిక గ్రంథము ఇదే విధమైనా ఆలోచనను తెలుపున్నది: "సమస్త మానవుల గూర్చిన ఆతురతలేని వాడు, నీవు గాక ఏ దేవుడు లేదు."[11]

**వచనము 8.** విశ్వాసులు తమ బాధ్యతలను, మరియు వారి భవితవ్యములను గంభీరంగా పరిగణించవలెనను మందలింపు, లేఖనాల్లో సర్వసాధాణమైన సంగతే. **నిబ్బరమైన బుద్ధిగలవారై యుండుడని**, పేతురు రాస్తున్నాడు. "నిబ్బరమైన" (*nēphō*) అనే పదము, ఆంగ్లములో వలెనే గ్రీకులో కూడ మత్తెక్కినవాడై యుండకూడదనే అక్షరార్థముగల పదమై యున్నది. ఏదియేమైనా, అది తరచుగా సంతులితమైన మరియు ఆత్మనిగ్రహముగల అనే అవగాహనతో ప్రయోగింపబడుతుంది, గనుక ఒకడు గంభీరంగాను

ఆలోచనాపూరితంగాను ఉండవలెను. “నిబ్బరమైన బుద్ధి కలిగియుండుట” అనంటే, ఏదో ఏడుపు ముఖంతో, విచారగ్రస్తంగా, ఎన్నడును నవ్వకుండా, జీవితంలో ఆనందించకుండా ఉండుట కాదు. దీని అర్థమేమంటే! మానవ జీవితం అర్థముతో కూడిన అంశమై యున్నది. ఎంతైనా, జీవితమనేది, ఒక గంభీరమైన విషయమై యున్నది.

అన్యమతారాధికుల అభిప్రాయాలు, అవి ఆనాటి ప్రాచీన మరియు ఆధునిక ప్రపంచం నుంచి, ఏ ఒక్క మానవ జీవితముకైనా ఏమంత విలువలేదన్నంత వరకు మానవ ఉనికిని తగ్గిస్తున్నాయి. అంతా అదృష్టంపైనే ఆధారపడియున్నది లేదా సమస్తము విధి చేతనే ఏలబడుచున్నదని బహుదేవతారాధికులుండిన గ్రీకులు మరియు రోమనులు కలిసి జీవించుచుండిన ప్రపంచంలోని అనేకులు అనుకున్నారు. మరణమంటే, సమూల నాశనగుట లేదా ఏదో మసకగా నున్న పాతాళ లోకంలోని తక్కువ హీనస్థితికి తోసివేయబడుట అని భావింపబడింది. స్తోయికుల ఉపదేశకులు సరకుల బండికి వెనుక భాగంలో కట్టబడి యుండిన కుక్క గూర్చిన ఒక కథ చెప్పుచుండిరి. తన బండిని ప్రక్క ఊరుకు తోలుకొని వెళ్లవలెనని యజమాని తీర్మానించుకున్నాడు, కాని ఆ కుక్క వెళ్లనంటుంది. ఇప్పుడేంజరుగుతుంది? బండి ఆ కుక్కను లాగుకుంటూ, రాళ్ల మీదగా, రప్పల మీదగా వెళ్లుచూ గమ్యాన్ని చేరుకున్నది. కుక్క గతి ఇంతంత అని చెప్పరాదు, దాని ఒల్లంతా గాయలే, రక్తమే. అప్పుడు ఆ స్తోయికుడు ఇలా చెప్పియుండవచ్చు, “చూసారా, బండి వెనకాలే వెళ్లాలనుకున్నా, వెళ్లడానికి నిరాకరించినా, ఆ కుక్క చేర్చాల్సిన చోటికే చేరింది కాదా. ఆ కుక్క వంటిదే, మీ జీవితం కూడ. అదృష్టం ఏది రాసి పెడితే అదే జరుగుతుంది. కాకపోతే, చేరాల్సిన చోటికి నీవు చేరాలని అనుకుంటున్నావన్నదే ప్రశ్న.కాబట్టి, బండి వెనకాలే వెళ్లు. అల్లరిగా, అల్లకల్లోలంగా అటు ఇటూ వెళ్లకు, అప్పుడు నీ జీవితం ధన్యమవుతుంది. నీ సొంత ఎంపికలకు మరీ ఎక్కువ విలువనీయవద్దు. ఏ విషయంలో కూడ ఎక్కువ నమ్మకం పెట్టుకొనవద్దు. నీవు ఏమేమీ చేస్తుంటావో, లేదా విశ్వసిస్తుంటావో అదంతా అంత ముఖ్యం కాదు.”

ప్రాచీన కాలం నాటి ప్రపంచంతో పోల్చుకున్నట్లయితే, ఆధునిక కాలంలోని ప్రాముక్యత లేదా ఉద్ఘాటింపు మారిపోయింది, అది దినదినం మారిపోతూనే వున్నది. పరిపాలించేది అంత ఎక్కువగా తలరాత కాదు గాని అదృష్టం. మానవ జీవితం పరిణామ సిద్ధాంతమునకు సంబంధించిన సృష్టి క్రమము యొక్క ప్రక్రియా ఫలితమై యున్నది, అంతకు మించినదేమీ కాదని చెప్పేవారిలో అనేకులకు విజ్ఞానశాస్త్రమే దేవుడై ఉన్నాడు. దాని పైభాగంలో గల గట్టి పెంకు మరియు అది కలిగియున్న ఆరు కాళ్లనుబట్టి బొద్దింక యొక్క భేదం గుర్తింపబడినట్టుగానే, ఒకే చేతిలోని ఇతర వ్రేళ్లన్నిటిని తాకగల సామర్థ్యంగల బొటన వ్రేలు మరియు వాని మెదడు పైభాగంలో ఎక్కువ మెలికలు తిరిగిన పదార్థం కలిగియుండుట ద్వారా మానవుడు ఇతర జీవుల నుంచి వేర్పరచబడుతున్నాడు. ఇతర ప్రాణుల్లో ఈ ఇద్దరు కూడ ప్రాణులే. బొద్దింక ప్రాణం గంభీరమైందికాని దాని కంటె ఎక్కువ, మానవ జీవితం కూడ గంభీరమైనదేమీ కాదు, ఒక ప్రాణి మరిణిస్తుంది, దాని స్థానంలోనే తరువాతి తరం పుట్టుకొస్తుంది. దీనికి తారతమ్యంగా, పేతురు. “నిబ్బరమైన బుద్ధిగలవారై యుండుడి” అని చెప్పుచున్నాడు. అనగా, “నీవు దేవుని జీవుడవు. గనుక నీవు నమ్మేది మరియు చేసేది ఎంతో ప్రాముఖ్యమై యున్నదనేది” అందులోని భావమై యున్నది.

ఒకడు జీవితాన్ని గంభీరంగా పరిగణించినప్పుడు, వాడు "నిబ్బరమైనవాడై" యున్నప్పుడు, వాడు **మెలకువగా ఉండవలసిన** అవసరం ఎంతైనా వున్నదని కూడ చెప్పుకోవాలి. **విరోధియైనవాడు, అపవాది, గర్జించు సింహమువలె, ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు** గనుక మెలకువగా ఉండవలసినందే. పేతురు రాసిన మొదటి పత్రికలో "అపవాది" గూర్చి పేర్కొనబడుట ఇదొక్కమారే. ఈ పత్రికలో "సాతాను" అనే మాట కనిపించదు. ఒక మూర్తిమంతముగల వాని గూర్చి, దేవునికిని మానవునికిని విరోధియైనవాని గూర్చి పేతురు హెచ్చరిస్తున్నట్టు అగుపిస్తుంది. "అపవాది" (*diabolos*) అనంటే, "అపకీర్తి కలుగునట్లు అపవాదులు చెప్పువాడని" అర్థం. కొన్ని పర్యాయములు ఈ పదము క్రొత్త నిబంధనలో దాని ఉత్పత్తివిషయకమైన అర్థంతో ప్రయోగింపబడింది (2 తిమోతి 3:3; తీతు 2:3–5). అది దాదాపుగా హెబ్రీ భాషాపదం *śatan*, "విరోధి" లేదా "నిందించువాడు" అనే అర్థమిస్తుంది. పేతురు రాసిన మొదటి పత్రికలో, అపవాది ఒక విరోధియై యున్నాడు. అపవాది అని పిలువబడుతున్న వీడు మానవుల పట్ల ఏంచేయాలని ఆశించినా, అది వారికి హాని చేయుటకే తప్ప మరొక ఉద్దేశం లేదు. వాడు ఆత్మలను మింగేస్తుంటాడు, నిత్య నాశనమునకు నడిపిస్తుంటాడు. అపవాది, ఒక సింహముతో పోల్చబడుట ఆసక్తికరమైన విషయమై యున్నది ఎందుకనగా యేసు "యూదా గోత్రపు సింహము" అని పిలువబడుతున్నాడు (ప్రకటన 5:5).

వ్యక్తిగత శోధన మరియు పాపములో అపవాది పాత్ర ఏమైయుంటుందో అర్థం చేసికొనడం కష్టతరమే. ఒకడు తన స్వకీయమైన దురాశ చేత ఈడ్వబడుటయే శోధన అని యాకోబు చెప్పుచున్నాడు (యాకోబు 1:14). ఒకడు పాపము చేయడానికి ఎన్నుకుంటాడను ధ్వనింపుతో, ఆజ్ఞాతిక్రమం పాపమని యోహాను చెప్పుచున్నాడు (1 యోహాను 3:4).

సాతాను మరియు అపవాదికి సంబంధించిన లేఖనములలోని ప్రస్తావనలను పాపము యొక్క శక్తిగా మూర్తీకరణము చేయడం, అదొక శోధనగా మారింది. ఇప్పుడు మనము చర్చిస్తున్న వాక్యభాగముల వంటి వాక్యభాగం ఇలా చేసికొనడమును కష్టతరం చేస్తుంది. అపవాది అనే వాడు వారు బబులోను దేశ పాలన క్రింద ఉండింన కాలంలో, యూదులలో తలెత్తిన పౌరాణిక భావన యని కొట్టిపారేయాలని కొందరు ఆశిస్తారు. దీనిని అంగీకరించడం కూడ కష్టమే, అపవాది గూర్చి క్రైస్తవుడు చెప్పగలిగే వివరము పరిమితముగా నున్నది. దాని నోటి మాటల్లోను క్రియల్లోను దేవుని సృష్టి ఆయనను ఒప్పుకొనకుండునట్లు శోధించుట ద్వారా దేవునికి అగౌరవము కలుగజేయవలెనని మొండి పట్టుబట్టిన, వ్యక్తిత్వముగల అస్తిత్వమై యున్నట్టుగా అగుపిస్తున్నాడు. ఒక విషయం నిశ్చయమై యున్నది: అపవాది ఒక చెడు దేవత, సృష్టికర్తయైనవానితో సరిసమానం మరియు సమనిత్యమైనవాడు కాదు. కాని అధికారం దేవుని చేతుల్లో ఉన్నది. సందర్శన దినమందు, ప్రభువు తిరిగి వచ్చినప్పుడు వాడు సమూలంగా ఓడింపబడును.

### లోకమందంతటను గల మీ సహోదరత్వము (5:9–11)

**9లోకమందున్న మీ సహోదరులయందు ఈ విధమైన శ్రమలే నెరవేరుచున్నవని యెరిగి, విశ్వాసమందు స్థిరులై వానిని ఎదిరించుడి. 10తన నిత్యమహిమకు క్రీస్తునందు మిమ్మును పిలిచిన సర్వకృపానిధియగు దేవుడు, కొంచెము కాలము మీరు శ్రమపడిన**

**పిమ్మట, తానే మిమ్మును పూర్ణులనుగాచేసి స్థిరపరచి బలపరచును. [11]యుగయుగములకు ప్రభావమాయనకు కలుగునుగాక ఆమేన్.**

అపొస్తలుడు తన పత్రికను ముగించజూస్తున్నాడు, తన పాఠకులు అనుభవించుచుండిన శ్రమ పత్రికయందంతటను తన కళ్లముందే అండింది, గనుక అపొస్తలుడు ప్రోత్సాహకరమైన మాటలతో తన పత్రికను ముగించడం ఎంతైనా సమంజసమే. ఏదో ఒక విధంగా, తన పాఠకుల శ్రమలను ప్రేరేపించినవాడు అపవాదే. వారు వానిని ఎదిరించాల్సి యుండింది, మరియు వారు అనుభవించుచుండిన శ్రమలో ఈ విశాల విశ్వంలోని తోటి విశ్వాసుల సహోదరత్వం కూడ పాలుపంచుకుంటున్నదను ఎరుకతో వారు ఆదరణ పొందవలసినవారై యుండిరి. ఇంకా, దేవుడు ఈ యుగమును సమాప్తి చేయునప్పుడు వారి కొరకు వేచియుండిన మహిమ గూర్చి వారికి గుర్తుచేయబడింది.

**వచనము 9.** అపవాది ఎదిరింపబడాల్సిందేనని యాకోబు మరియు పేతురు రచించారు, కాని ఈ ఎదిరింపును యాకోబు సూటిగా దేవునికి లోబడి యుండుటతో ముడిపెట్టాడు (యాకోబు 4:7). **విశ్వాసమందు స్థిరులై, వానిని ఎదిరించుడని** చెప్పినప్పుడు, పేతురు అలోచన కూడ ఇందుకు ఏమంత దూరంలో లేదు. విశ్వాసి తన విశ్వాసమును తోటి విశ్వాసుల సామూహిక సహవాసంలో రూఢిపర్చుకున్నప్పుడు వాడు అపవాదిని ఎదిరిస్తాడు (1:17-19). "ఎదిరించుట" అనంటే, "యేసు క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు" విశ్వాసనియమైనవారముగా కనుగొనబడుట యని అర్థం (1:7). అనగా, నిన్ను గూర్చి చెడ్డ మాటలు పలుకువారి విషయమై, 'దెబ్బకు దెబ్బ అన్నట్టు, బదులు చెడ్డ మాటలు పలుకుటకు నిరాకరించుట యని అర్థం (2:23; 3:9). అనగా, జీవితమును ఉన్నతమాన నైతికమైన స్థాయిలో నిర్వహించుకొనుచు కొనసాగుటకై నిబద్ధత కలిగియుండుట అని అర్థం (4:3, 4). క్రీస్తును ఒప్పుకొనడానికి ప్రయాసం, ఎదిరింపు, మరియు దృఢసంకల్పం ఆవశ్యకమై యున్నవి. క్రైస్తవ జీవితం ఒప్పుకోలుతో, క్రీస్తు నామములో బాప్తిస్మము పొందుటతో, స్నేహితుల అండదండలతో, మరియు భావోద్రేకపూరితమైన అమితోత్సాహంతో మొదలవుతుంది. అటుతరువాత, వాస్తవికత ఏర్పడుతుంది. విత్తువాని ఉపమానములో వలె, కొన్ని పర్యాయాలు నేల ఆశించినంత లోతైనదై యుండదు. అనేకులు లౌకిక జీవితానికి వెనుదిరిగారు. అపవాదిని ఎదిరిస్తూ, అంతము వరకు బలంగాను సుస్థిరంగాను నిలిచియుండగోరు వారికి, విశ్వాసంలో సుస్థిరత, ప్రార్థనా జీవితం, పట్టుదల, మరియు తోటి విశ్వాసుల సహాయ సహకారాలు ఆవశ్యకమై యున్నవి.

పేతురు తన పత్రికలో తన పాఠకుల శ్రమను సుస్పష్టంగా సంబోధించడం నాలుగవసారి (1:6-9; 3:13-17; 4:12-19; 5:9, 10), ఒకడు శ్రమనొందునప్పుడు, వాడు ఒంటరిగా లేదనియు, వానితో పాటు ఇదే కఠిన పరీక్షలో ఇతరులు సహితం పాల్గొనుచున్నారని తెలిసికొనడం ఎంతో గొప్ప ఊరటను కలుగజేస్తుంది. **లోకమందున్న వారి [మీ] సహోదరులయందు ఈ విధమైన శ్రమలే నెరవేరుచున్నవని** తన పాఠకులు తెలిసికొనవలెనని అపొస్తలుడు ఆశించాడు. చరిత్ర సంబంధమైన ప్రశ్నలపై ప్రభావం చూపడానికి దీని కంటె ఎక్కువ ప్రాముఖ్యతగలది, బహుశా ఇతరమైన ఏ వాంగ్మూలమైనను ఈ పత్రికలో ఉండకపోవచ్చు. ప్రభువు మరణించిన దాదాపు ముప్పది ఐదు సంవత్సరముల

తరువాత, పేతురు విశ్వ వ్యాప్తమైన విశ్వాసుల సహవాసము గూర్చి వ్రాయమనేది గమనార్హమైన విషయమై యున్నది.

ఆ యా ప్రాంతాల్లో చెదరిపోయినప్పటికిని, క్రైస్తవులు ఒకరితో నొకరు సంబంధములు కలిగియుంటూ, ఒకరినొకరు బలపర్చుకుంటూ, ఒకరికొకరు తోడుగా నిలిచారు. ఈ విశాల విశ్వమంతటిలోను, వారొక సహవాసమై యుండిరి, వారొక సహోదరత్వమై యుండిరి. "బైబిలు సంబంధమైన ప్రామాణికమైన క్రైస్తవ్యం భద్రతగల, స్వయంతృప్తమైన, హాయిని గొలుపు, స్వార్థపరమైన, తప్పించుకొనజూచు చిన్న మతము కాదు ... అది సంకుచితమైన ఆత్మాభిమానము నుంచి మనలను వెలుపలకు ఈడ్చుకొని వచ్చి మనము ఆయనకు సాక్షులముగా ఉంటూ ఆయనను సేవించుచున్నవారమై యుండునట్లు, దేవుడు సృజించిన లోకం లోనికి మనలను విసరివేయు విస్ఫోటకమైన, క్రేంద పరాన్ముఖమైన శక్తియై యున్నదంటూ" జాన్ స్టాట్ యుక్తంగా వ్యాఖ్యానించాడు.[12]

అంతకంతకు అభివృద్ధిచెందుతూ విశ్వమంతటిని జయించుచూ వర్ధిల్లుచుండిన మహోద్యమములో వారు భాగమై యున్నారని అపొస్తలుడు తన పాఠకులకు గుర్తుచేయదలచినది ఇతర విషయాల్లో ఒకటై యుండింది. వారు విశ్వసించిన సువార్త వారి మధ్య ఎలా విస్తరించుచుండిందో అలాగే "సర్వ లోకములో ఫలించుచుండినదని" పౌలు కొలొస్సయులకు వ్రాయుచున్నాడు (కొలొస్సయులకు 1:6; రోమీయులకు 10:18 చూడుము). క్రీస్తు సువార్తను పౌలు "యెరూషలేము మొదలుకొని చుట్టుప్రక్కలనున్న ప్రదేశములందు ఇల్లూరికు ప్రాంతము వరకు" మాత్రమే ప్రకటించలేదు (రోమీయులకు 15:19), స్పెయిన్ దేశానికి కూడ వెళ్లవలెనని కలలుగన్నాడు. (రోమీయులకు 15:23, 24). పౌలు రచించిన పత్రికలు మరియు అపొస్తలుల కార్యముల గ్రంథంలో నుంచి మనకు పౌలు చేపట్టిన మిషనెరీ ప్రయాణముల గూర్చి కొంత వరకు తెలియుచున్నది. అయితే పేతురు గూర్చి కొంచెమే తెలుస్తుంది మరియు క్రీస్తు సువార్తను ఆ నాటి సామ్రాజ్యమందంతటను ఒకరి నుంచి మరొకరికి విస్తరింపజేసిన అసంఖ్యాకమైన బోధకులు మరియు ఉపదేశకుల గూర్చి ఇంచుమించుగా ఏమియు తెలియడం లేదు.

**వచనము 10.** వారి పొరుగువారై యుండిన అన్యమతారాధికుల మధ్య నివసిస్తూ క్రీస్తు నామమును ధరించి, క్రీస్తు నామమును ఒప్పుకొనినందుకు శ్రమలననుభవించిన క్రైస్తవులు తమ్మునుతాము మరియు ఇతరులను కొన్ని కష్టతరమైన ప్రశ్నలు వేసికొని యుందురు. "వారు నమ్మిన దేవుడు వారిని కాపాడుటకు సమర్థుడుకాడా? అలాగైతే, ఎందుకు కాపాడలేదు?" వారి స్నేహితులు మరియు కుటుంబములు సేవించుచుండిన దేవతలను ఆరాధించినప్పుడు వారు అపహాస్యము చేయబడలేదు మరియు పక్షపాతము చూపింపబడలేదు. అలాగైతే ఇప్పుడు ఈ సంఘటనలు సంభవించడానికి ఎందుకు అనుమతిస్తున్నాడు? అందుకు పేతురు, ఇప్పుడున్న పరిస్థితులు ఇలాగే ఎంతో కాలం కొనసాగవని ప్రత్యుత్తరమిచ్చుచుండెను. **తన నిత్య మహిమకు క్రీస్తునందు మిమ్మును పిలిచిన సర్వకృపానిధియగు దేవుడు కొంచెము కాలము మీరు శ్రమపడిన పిమ్మట తానే మిమ్మును పూర్ణులనుగా చేసి స్థిరపరచి బలపరచును.** ఈ జవాబు అపొస్తలుడు ఇంతకు మునుపు ఇచ్చినటువంటిదే (1:8, 9). పేతురు, "మీ చూపంతటిని చక్రవాళంపైనే నిలిపియుంచండి" అని చెప్పుచుండెను. అనేక సంవత్సరముల క్రితం, కీర్తనకారులు వారి శ్రమను ఇదే విధంగా గ్రహించారు.

కీడును ఎదుర్కొంటూ, ఇది తాత్కాలికమైనదే అని వారు తర్కింతారు. చివరకు జయించేది దేవుని చిత్తమే. "నిశ్చయముగా నీవు వారిని కాలు జారు చోటనే ఉంచియున్నావు. వారు నశించునట్టు వారిని పడవేయుచున్నావని" కీర్తనకారుడు తన శత్రువుల గూర్చి రాస్తున్నాడు (కీర్తనలు 73:18). ఇంకా, "ఆకాశమందు నీవు తప్ప నాకెవరున్నారు? నీవు నాకుండగా లోకములోనిది ఏదియు నాక్కరలేదు" అంటూ కొనసాగుతున్నాడు (కీర్తనలు 73:25).

పేతురు ప్రయోగిస్తున్న ప్రతి పదజాలము క్లుప్తంగా వివరింపబడాల్సి వున్నది. వారు తమ్మునుతాము అప్పగించుకున్నవాడు **సర్వ కృపానిధి యగు** "దేవుడై యున్నాడు." 4:10లో, అపొస్తలుడు "దేవుని నానావిధమైన కృపను" పేర్కొన్నాడు. యేసు క్రీస్తు యొక్క దేవునిలో కృప అన్నిటి శ్రేష్ఠమైన స్థాయిలో అనుభవింపబడుతుంది. కృప ఎన్నడును దేవునితో ముగియదు; ఆయన ఉనికికి ఆవశ్యకమై యున్నది. వారి పాపముల నుంచి వారు రక్షింపబడినప్పుడు క్రీస్తు యేసు లోనికి బాప్తిస్మము పొందుట ద్వారా పేతురు రాసిన పత్రికను అందుకున్నవారి చేత ఆయన కృప అనుభవింపబడుతూ ఉన్నది (3:21). వారు ఆయన కృపలో జీవించారు; అట్లయినప్పటికిని, కృప యింకా అనుభవింపబడాల్సి వుండింది. వారు ఆ దినము కొరకు ఎదురుచూస్తూ జీవించారు.

"తన నిత్య మహిమకు [వారిని] పిలిచిన దేవుడు" అను మాటలు, ఈ పత్రికలోని ప్రారంభ పలుకులను జ్ఞప్తికి తెచ్చుచున్నవి. అపొస్తలుడు తన పాఠకులను "ఏర్పరచబడిన వంశము" అని వర్ణించాడు. వారు "యేసు క్రీస్తు రక్తము వలన ప్రోక్షింపబడుటకు" "(దేవుడు) ముందుగా ఎరిగినవారై" యుండిరి. "మృతులలో నుండి యేసు క్రీస్తు తిరిగి లేచుటవలన జీవముతో కూడిన నిరీక్షణ కలుగునట్లు దేవుడు వారిని మరల జన్మింపజేసెను." పేతురు సంబోధించుచుండిన క్రైస్తవుల మహిమ ఆరంభమయ్యింది, కాని ఆ మహిమ వారు అనుభవించిన సమస్త ఆశీర్వాదమున్నిటిని మించినదై యుండెను. అది "నిత్య మహిమయై" యుండెను. పేతురు మాటలు, అనుభవింపబడాల్సి వున్న మహిమ యొక్క శ్రేష్ఠత్వమును మరియు మొత్తమంతటిని వివరిస్తున్నాయి. మహిమ యొక్క నేపథ్యం దృష్ట్యా అర్థంచేసికొనబడినప్పుడు ఆ శ్రమభారం భరించడానికి చులకన అయినదై యుండింది.

భవిష్యత్తు గూర్చిన నాలుగు క్రియాపదములతో, వాటి వక్కాణింపులో ఉద్ఘాటనగలవై వాటితో, "నిత్య మహిమ" సంపూర్ణమగు వరకు కూడ తన పాఠకుల పట్టువిడువక కొనసాగవలెనని పేతురు వారిని మందలించుచున్నాడు. ప్రస్తుతకాలం యుగంలో, దేవుడు **తానే వారిని పూర్ణులనుగాచేసి, స్థిరపరచి మరియు బలపరచునని** అపొస్తలుడు వాగ్దానం చేస్తున్నాడు. గ్రీకులో ఉద్ఘాటింపుతో కూడిన సర్వనామము చేర్చబడియున్నది, గనుక ఈ మాటలను ఇలా చెప్పుకొనవచ్చు, "మిమ్మును పిలిచిన దేవుడు ఈ కార్యములన్నిటిని నెరవేర్చునని మీరు దృఢనిశ్చయంగలవారై యుండవచ్చు." ప్రతి ఒక్క మాట దాని దాని స్వల్ప వ్యత్యాసమును కలిగియున్నది, అయితే వాటిలో గల విలక్షణమైన అర్థాల గూర్చి పెద్దగా కంగారుపడాల్సిన అవసరం లేదు. ఈ విధంగా ఈ క్రియాపదములన్నిటిని ఒక్కచోట పేర్చినట్టుగా ఏర్పాటుచేయడం ద్వారా అది ఆయన మహిమ ప్రత్యక్షపరచబడు వరకు దేవుడు పిలిచినవారిని కాపాడుటకు ఆయనకు గల సంపూర్ణాధికారం యొక్క ప్రాధాన్యతను నొక్కివక్కాణిస్తుంది.

"పూర్ణులు" (*katartizō*) అని అనువదింపబడిన పదము NIVలో

"పున:రుద్ధరింపబడిన" అని అనువదింపబడింది. ఇదే పదం, జెబెదయి కుమారులు వారి వలలు "బాగుచేసికొనుచుండిరి" అని చెప్పడానికి మత్తయి 4:21లో ప్రయోగింపబడింది. అనగా, దేవుని ప్రజలు తొట్రిల్లినప్పుడు ఆయన వారిని బాగుచేస్తుంటాడనేది దీని భావం; ఆయన వారి పాపములను క్షమిస్తాడు. ఆయన వారిని "పున:రుద్ధరించుటకును" వారిని స్థిరపరుచుటకును సమర్థుడై యున్నాడు. "స్థిరపరచును" (*stērizō*) అను మాట ఒక వస్తువు దేని చేతనైనను కదిలింపబడకుండునట్లు భద్రంగా, గట్టిగా బిగించుట లేదా పదమును ప్రయోగిస్తుంది. ధనవంతుడు మరియు లాజరు కథలో, "మహా అగాధముంచబడి యున్నదని" వర్ణించడానికి యేసు ఇదే పదమును ప్రయోగించాడు (లూకా 16:26). "బలపరచును" (*sthenoō*) అని అనువదింపబడిన పదం, దీని ముందటి పదమిచ్చుచున్న అదే అర్థమునకు దగ్గరగా ఉన్నది. ఈ పదము క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే ఉపయోగింపబడింది. చివరి మాట (NASBలో), "స్థాపించును" (*themelioō*), అనగా "కచ్చితమైన పునాదిపై కట్టును" అని అర్థమిస్తుంది. దేవుడు క్రైస్తవులను, బహు బాగుగా కట్టబడిన పట్టణము లేదా ఒక గొప్ప ఇంటి వలె, సుస్థిరమైన పునాదిపై కట్టును.

**వచనము 11.** ఇది అపొస్తలుడు 4:11లో రచించిన దాని కంటె చిన్న స్తుతిగీతమై యున్నది. 4:11లోని ప్రధానాంశం, యేసు ఇచ్చుటి ప్రధానాంశం, దేవుడు ఒకరిని మహిమ పరచు మాటలు మరొకరిని కూడ మహిమపరచును. గ్రీకు వాక్యంలో అభివ్యక్తం చేబడిన క్రియా పదము. NASB దీనికి విధివాచక క్రియా రూపంలో లేదా ఇచ్ఛార్థక క్రియా రూపంలో ఒక క్రియా పదమును సమకూర్చుచున్నది: **యుగయుగములు ఆయనకే ప్రభావము కలుగును గాక. ఆమేన్.** నిశ్చయార్థక క్రియా రూపంలో ఒక క్రియా పదము సమూరర్చబడినప్పుడు ఈ స్తుతిగీతం బలమైనదై యుంటుంది: "యుగయుగములు ఆయనకే ప్రభావము కలుగును." పేతురు నాలుగు క్రియా పదములను భవిష్యత్ నిశ్చయార్థకంలో ప్రయోగించినందునుబట్టి, ఇచ్చట నిశ్చయార్థకమైన క్రియా పదమును నిలిపి ఉంచటమే మంచిదనిపిస్తుంది.

---

సూచనలు

[1]పెద్దలు సరైన నియామకము మరియు పనుల గూర్చిన మరిన్ని వివరాలకు Everett Ferguson, *The Church of Christ: A Biblical Ecclesiology for Today* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1996), 295-98, 310-27 చూడుము. [2]J. N. D. Kelly, *A Commentary on the Epistles of Peter and of Jude,* Black's New Testament Commentaries (London: Adam & Charles Black, 1969), 198-99. [3]అధ్యక్షుడు అని అర్థమిచ్చుచున్న ఆంగ్ల పదము "bishop", *episkopos* అనే గ్రీకు పదము యొక్క కలుషితమైన పదమై యున్నది. వారు సంఘములలో సర్వసాధారణముగా ప్రయోగింపబడుచుండిన పదములను ప్రయోగించుట ప్రయోజనకరమవుతుందని KJV అనువాదకులకు మార్గదర్శకముగా నుండునట్లు ఇవ్వబడిన ఆదేశములలో ఒకటై యుండింది. Church of England లోని సంఘముల బాధ్యతలు వహించిన అధికారులు "bishops" అని పిలువబడుచుండిరి గనుక, సంబంధిత గ్రీకు పదమును అనువదించడానికి ఇదే పదము వాడబడింది. [4]1 పేతురు 1:3, 4లోను మరొక చోటను, *(klēronomia)* యొక్క ద్వంద్వ రూప పదము "స్వాస్థ్యము" అని అనువదింపబడింది. [5]J. Ramsey Michaels. *1 Peter,* Word Biblical Commentary, vol. 49 (Waco, Tex.: Word Books, 1988). 286. [6]C. S. Lewis, *Mere Christianity* (New York: Macmillan Co., 1961), 94. [7]గ్రీకులో రెండు సమానాంతర విశేషణములున్నవి, "చిన్నవారు" మరియు "పెద్దవారు." ఈ విశేషణములు పుంలింగ బహువచనంలో ఉన్నవి, అదుచేత అనువాదకులు దానికి

సరైన అర్థాన్ని ఆరోపించడానికి “చిన్నవారు” తరువాత “పురుషులు” అనే పదాన్ని చేర్చారు, కాని “పెద్దలు” విషయంలో అదనపు పదము అవసరము లేకుండింది. [8]Alan M. Stibbs and Andrew F. Walls, *The First Epistle General of Peter,* Tyndale New Testament Commentaries (Grand Rapids Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1959), 170. [9]J. Goetzmann, “Care, Anxiety,” in *The New International Dictionary of New Testament Theology,* ed. Colin Brown (Grand Rapids Mich.: Zondervan, 1976), 1:277. [10]R. E Enlow, “Anxiety,” in *Evangelical Dictionary of Biblical Theology,* ed. Walter A. Elwell (Grand Rapids, Mich.: Baker Books, 1996), 28.

[11]Wisdom of Solomon 12:13 (NRSV). [12]John Stottt, *The Contemporary Christian* (Leicester, U.K.: Intervarsity Press, 1992), 335.